RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక :65 ‖ హైదరాబాద్ ‖ మంగళవారం, ఏప్రిల్ 02, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# పార్లమెంట్ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్



- కాకరేపుతున్న ఆ నాలుగు స్థానాలు.. ఆ స్థానంలో అభ్యర్థి మార్పు!
- పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా టీ.కాంగ్రెస్ దూకుడు
- దశలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ కనీసం 14 స్థానాల్లోనైనా జెండా ఎగరేయాలని వ్యూహాలు
- ఈ నాలుగు స్థానాల్లోనూ పోటీ ఎక్కువగా ఉండడంతో అధిష్టానంతో చర్చించి పేర్లు ఖరారు చేసేందుకు టీ.కాంగ్రెస్ కసరత్తు
- తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించింది టీ.కాంగ్రెస్.
- మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం

**ఢిల్లీ:**

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి తెలంగాణలో ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థులను దశల వారీగా ప్రకటిస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు 17 స్థానాలకు అభ్యర్థులను డిక్లేర్ చేయగా.. అధికార కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా టీ.కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది. దశలవారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ కనీసం 14 స్థానాల్లోనైనా జెండా ఎగరేయాలని వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా 8 జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్.. తెలంగాణకు సంబంధించి 13 స్థానాల్లో క్యాండేట్లను ప్రకటించింది. మరో నాలుగు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన పెండింగ్ పడుతూ వస్తోంది. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ నాలుగు స్థానాల్లోనూ పోటీ ఎక్కువగా ఉండడంతో అధిష్టానంతో చర్చించి పేర్లు ఖరారు చేసేందుకు టీ.కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే.. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జులను నియమించింది టీ.కాంగ్రెస్.



## అకౌంటెంట్‌ను సీఎండీ చేసిన ఘనత కేసీఆర్‌దే

- కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలే
- కేసీఆర్ పాలనలో తెలంగాణలో వాటర్ మేనేజ్‌మెంట్ లేదు
- చలికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది
- మా పాలనలో ఇంకా వర్షాకాలం రానే రాలేదు
- కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ అని డబ్బా కొట్టారు
- నీళ్లు ఉంటే ఇప్పటికే అది మొత్తం కూలిపోయేది
- తెలంగాణ ప్రజలపై కేసీఆర్ మోయలేని భారం మోపారు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఢిల్లీ**

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో వాటర్ మేనేజ్‌మెంట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎండిన పంటలను పరిశీలించిన తర్వాత సూర్యాపేటలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి సోమవారం ఢిల్లీలో స్పందించారు. 'చలికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. మా పాలనలో ఇంకా వర్షాకాలం రానే రాలేదు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ అని డబ్బా కొట్టారు అది కూడా కూలిపోయింది. నీళ్లు ఉంటే ఇప్పటికే అది మొత్తం కూలిపోయేది. కేసీఆర్ హయాంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు.

## నూతన ఆర్థిక సంవత్సరం 2024-25 షురూ..

- అమల్లోకి కొత్త నిబంధనలు
- కొత్త చెల్లింపుదార్లకు డీఫాల్ట్‌గా వర్తించనున్న నూతన పన్ను విధానం
- కీలకమైన 800 రకాల ఔషధాల ధరలు స్వల్పంగా పెరుగుదల
- మార్చి 31 నాటికి కేవైసీ అప్‌డేట్ చేయకుంటే రెట్టింపు టోల్ ఛార్జీలకు అవకాశం



## రేవంత్ జర జాగ్రత్త..

### కాంగ్రెస్‌లోనే ఏక్‌నాథ్ షిండేలు
### బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు

- ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు చేయాలని కేటీఆర్ డిమాండ్
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు
- కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నల్లగొండ/హైదరాబాద్**

కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ



## రాహుల్ వ్యాఖ్యలుపై కఠిన చర్యలు




- మోదీ సర్కార్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- కాంగ్రెస్ ఎంపీపై కఠిన చర్యలకు కేంద్ర మంత్రి డిమాండ్
- రాహుల్‌కు కేవలం నోటీసులు జారీ చేస్తే సరిపోదు
- ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇండియా విపక్ష కూటమి చీలిపోతోంది

## ట్యాపింగ్ కేసు ఎవ్వర్ని వదలం

- కూతురు ఒక కేసులో ఇరుక్కుపోయింది
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరెవరు ఇరుకుతారో అని బీఆర్ఎస్ వాళ్లకు భయం పట్టుకుంది
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మిగలదు
- కేసీఆర్ స్పీచ్‌పై మంత్రి ఉత్తమ్ రియాక్షన్ ఇదే...
- కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే
- ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారు
- ఒడిపోవడమే కాదు, పార్టీ మిగలదు అనే భయం కేసీఆర్‌లో మొదలైంది
- పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదు




**హైదరాబాద్**

తెలంగాణలో హాట్ టాపిక్ గా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ చేసిన వాళ్లను వదిలేదే లేదని, ట్యాపింగ్ వెనుక ఎంత పెద్ద నాయకులు ఉన్నా శిక్ష పడుతుందని ఉత్తమ్ హెచ్చరించారు. తన ఫోన్ కూడా ట్యాప్ చేశారని అన్నారు. కూతురు ఒక కేసులో ఇరుక్కుపోయింది. గొర్రెల స్కాంలో కొందరు ఇరుక్కుపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరెవరు ఇరుకుతారో .

## ఎన్నికల సర్వేల్లో రిషి సునాక్‌కు షాక్

- కన్జర్వేటివ్ పార్టీ ఓటమి ఖాయం
- కేబినెట్‌లోని సగానికి పైగా మంత్రులకు పరాజయం తప్పదు
- అధికార కన్జర్వేటివ్ పార్టీకి 100 పార్లమెంట్ స్థానాలు కూడా దక్కడం గగనమే
- ప్రతిపక్ష లేబర్ పార్టీ 468 సీట్లు గెలుచుకుని, 286 సీట్ల మెజారిటీ సాధిస్తుందని కూడా అంచనా
- బ్రిటన్ ఎన్నికల సర్వేలో వెల్లడి



## రూ. 151 చెల్లిస్తే.. ఇంటికే రాములోరి తలంబ్రాలు

- గతేడాదిలానే ఈసారి కూడా దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకార
- ఈ తలంబ్రాలు కావాలనుకొనే భక్తులు టీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలి
- వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని ఉపయోగించుకోవచ్చు.



**హైదరాబాద్:**

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను ఈ ఏడాది భక్తులకు అందజేసేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. గతేడాదిలానే ఈసారి కూడా దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఈ తలంబ్రాలు కావాలనుకొనే భక్తులు టీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని టీఎస్ ఆర్టీసీ తెలిపింది. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని పేర్కొంది. సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం తలంబ్రాలను భక్తులకు హోం డెలివరీ చేయనున్నారు. కాగా ఏప్రిల్ 17న భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు అంగరంగ

# వాహన తనిఖీలో 98500 పట్టివేత



కాసిపేట (వుదయం విలేఖరి)పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నీ టోల్ ప్లాజా సమీపంలో చొప్పరిపల్లే వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లో ఎస్ ఎస్ టి-2 బృందంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు ఆదివారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శశిధర్ కాసిపేట ఎస్సై సి. ప్రవీణ్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గోదావరిఖని కి చెందిన అల్లివర్ అర్జున్ (30) %ం/శీ% రాందాస్ నుండి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న 98500 రూపాయల ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తదుపరి చర్యల కోసం స్వాధీనం చేసుకున్న మొత్తాన్ని ఎస్ ఎస్ టి-2 టీమ్ ఇంచార్జి కి అప్పగించడం జరిగిందని తెలిపారు

# పేద ప్రజల ఇళ్లను కూలగొట్టడం దారుణం



ఖమ్మం ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా రంగనాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కాలనీలో మధ్యతరగతి ప్రజలు ఇల్లులు పోలగొట్టడం దారుణమని ఐఎఫ్టియు నాయకుడు పేరబోయిన వెంకన్న ఈ సందర్భంగా ఆయన పాల్గొన్నారు కలిసి నిర్మాణాలను పరిశీలించి మాట్లాడారు. ఇదే విషయమై సిపిఎం నాయకులు ఎర్ర శ్రీకాంత్ నవీన్ రెడ్డి తదితరులు ఆర్డీవో గణేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు వారి వారసులు నాయకులు ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

## అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........



హైదరాబాద్,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %అజూ౩%,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. %అజూ౩% 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

# ఘనంగా శ్రీరామలింగేశ్వర.స్వామివారి కల్యాణం అగ్నిగుండాలు

యాదాద్రి భువనగిరి /,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మోత్కుర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీరామలింగేశ్వర స్వామి వారి కల్యాణం అగ్నిగుండాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఇక్కడ అన్ని గుళ్లలకు తూర్పు వైపు ముఖ ద్వారం ఉంటాయి.కానీ మోత్కుర్ లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి గుడికి మాత్రం ఉత్తరం వైపు ముఖ ద్వారం ఉంటుంది అలాగే శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఊరేగింపుగా పట్టణంలో అన్ని వీధుల్లో తిరిగి సూర్యోదయంనికి ఆలయ ప్రాగణానికి చేరుకుంటారు అనంతరం ఖండాలు చదివి గెలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు

ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షురాలు గుర్రం కవిత ఉపాధ్యక్షుడు వెంకటయ్య కౌన్సిలర్ ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రు గౌడ్ బయ్యని రాజు సజ్జనం మనోహర్ పల్లెర్ల వెంకన్న బొల్లెపల్లి శ్రవణ్ కుమార్ పత్తూరు అంజయ్య బుర్ర యాదయ్య బీసీ యాదగిరి బుర్ర సంతు ఆలయ అర్చకులు వెంకటరమణ శర్మ లక్ష్మణ శర్మ రాజలింగం శర్మ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు వెల్లడి.




పాలేరు ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):జవహర్ నవోదయ విద్యాలయాల్లో వచ్చే ఏడాది ఆరో తరగతి ప్రవేశానికి జనవరి 20న నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను విద్యాలయ సమితి వెల్లడించింది. విద్యాలయ సమితి అంతర్జాలం ద్వారా ఈ ఫలితాలను ప్రకటించింది. పాలేరు లోని నవోదయ విద్యాలయంలో 80 సీట్ల భర్తీకి నిర్వహించిన పరీక్షకు 3140 మంది దరఖాస్తు చేసుకోగా 2492 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. విద్యాలయ సమితి ఫలితాలను వెల్లడించారు.

# కామ్రేడ్ కిరణ్ అన్న ఆశయాలను కొనసాగిద్దాం..



వైరా ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):ఏన్కూర్ మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రోగ్రెస్ యు ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి కిరణ్ అన్న సంస్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో తన 26 సంవత్సరాల పోరాట కాలములో ఆటో కార్మికుల కోసం ఐ ఎఫ్ టి యు జెండా వెలుగులో వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు చివరికి క్యాన్సర్ మామారి ఆయనని పొట్టన పెట్టుకుంది . కరెంటు ఉద్యమంలో మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన ఉండి పోరాడారు ఆయన పోరాట మార్గంలో మనమంతా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెస్ యు ఆటో అండ్ మోటార్ వర్కర్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కే లాల్ మియా ఆటో కార్మికులు పాండు వెంకన్న నరసింహారావు మోతిలాల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# రైతులను ఆదుకోవాలి

## ఎండిన మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించిన నామ నాగేశ్వరరావు, తాతా మధు



వైరా ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):కొణిజర్ల మండలం తీగల బంజర లో ఎండిపోయిన మొక్కజొన్న పొలాలను స్థానిక నాయకులు, రైతులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీరందక పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి, నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని నామ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీటీసీ కవిత, స్థానిక పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోట్ల శ్రీనుకు పరామర్శఈ సందర్భంగా అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పోట్ల శ్రీను ను వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు.ఆయనతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పొందిన వారిని స్వయంగా కలిసిన గంటా రవికుమార్.

-మరొక్క మారు మోడీ సర్కార్ అంటూ లబ్ధిదారులకు విన్నవించిన గంట.

-కార్యకర్తలందరూ విధిగా ప్రజల్లో ఉండాలి అంటున్న గంటా రవి కుమార్.

-లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ.



నర్సంపేట ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణ లో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను స్వయంగా కలిసి వారికి మోడీ సర్కార్ చేసిన కార్యక్రమాలు, పేదలకు అందించిన సంక్షేమ ఫలాలని వివరిస్తూన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల సంవృద్ధి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నర్సంపేట పట్టణ కేంద్రంలో బూత్ నంబర్ 161,162 లలో లబ్ధిదారులను కలిసి గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొంద్దిన లాభార్థులను ప్రత్యేకంగా కలుసుకొని వారికి మరొక మారు మోడీకి ఓటేయాలంటూ విన్నవించుకున్నారు. ప్రత్యేక్షంగా లబ్ధి దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి, మరొక సారి మోడీ ని ఆశీర్వధించాలిని కోరినారు. తదనంతరం పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ను వారి మాతృవియోగం చెందారని తెలుసుకొని పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ నరసింహారావులు, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు,

రెండో వార్డ్ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, మూడో వార్డ్ కౌన్సిలర్ కవిత వీరన్న, 16వ వార్డు కౌన్సిలర్ గోల్యానాయక్, మినుముల రాజు 17వ వార్డ్ కౌన్సిలర్, కొంపల్లి రాజు, సందీప్, సప్తగిరి పృధ్వి విజయ్ నరేందర్ జి రాజు కార్యదర్శులు, వివిధ మోర్చా నాయకులు, ,బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించండి



అలంపూర్ ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)మహనీయుల జయంతిలను ఘనంగా నిర్వహించాలి అని అయిజ మండల అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ఏఈ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతిలు ఉన్నాయి. ఈ నెలలో 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అలాగే 11న మహాత్మా జ్యోతి భాపులే జయంతి ఉన్నది. కనుక మీరు మన అయిజ పట్టణంలోని మాదిగ వాడలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వపరంగా రంగులు వేయించగలరని కోరుచున్నాము. అలాగే ఈనెల 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమం కూడా ఉన్నది కనుక ఆ విగ్రహానికి కూడా రంగులు వేసి ప్రభుత్వ పరంగా వేసి జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నామని అఖిల పక్షం కోరింది.

# 'బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి'

కూకట్పల్లి,,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపీహ బి డివిజన్ 6వ ఫేస్లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి పీవీ నరసింహారావు పార్క్, అంబేడ్కర్ పార్క్ ప్రజలతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్య క్రమాల గురించి వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ.

## -బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్.



నర్సంపేట ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్వయంగా కలిసినారు. లబ్ధిదారుల సంవృద్ధి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో బూత్ నంబర్ 73, 74, 75 లలో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలిసి గత 10సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొంద్దిన లాభార్థులను గంట రవికుమార్ ప్రత్యేక్షంగా లబ్ధి దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి, మరొక సారి మోడీని ఆశీర్వధించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్, నల్లబెల్లి మండల ఇంచార్జ్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, ఖానాపూర్ మండలం ఇంచార్జ్ తడక అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు రాజ్ కుమార్, యువమోర్చా అధ్యక్షులు శ్రద్ధగాని ప్రమోద్, దళిత మోర్చా అధ్యక్షులు కామెర పాపయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి, మండల కార్యదర్శి దేవేందర్, మండల నాయకులు ఈర్ల నాగరాజు, రవి, మహిపాల్, యాదగిరి, మనోహర్, యువమోర్చ నాయకులు కడియాల విజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థికి నవోదయ సీటు



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గండికోట యశ్వంత్ 2024 -25 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తిలో సీటు పొందారు. ఈ సందర్భంగా మోటకొండూరు సెయింట్ పీటర్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మీసాల రాజయ్య కరెస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్ మాట్లాడుతూ మోటకొండూరు మండలంలో గత 19 సంవత్సరాల క్రితం స్థాపించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత సెయింట్ పీటర్స్ పాఠశాల అని అన్నారు.

ఇంకా భవిష్యత్తులో మరేందరో విద్యార్థులను మంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మీసాల రాజయ్య కరస్పాండెంట్ కానుకంట్ల రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు.




నర్సంపేట ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణానికి చెందిన గొర్రె సూరయ్య అనారోగ్యంతో మరణించినారు, నర్సంపేట పట్టణంలోని వల్లబ్ నగర్ కు చెందిన మడికొండ ప్రభాకర్, ఇమ్మడి సామ్యూల్ అనే ఇద్దరు యువకులు మచ్చాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహాలపై పూల మాలలను వేసి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నేతలు పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, మాజీ వార్డు మెంబర్లు మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, ముఖ్య నాయకులు బాణాల శ్రీనివాస్, లక్కార్స్ రమేష్, నాడెం నాగేశ్వర్, శ్రీరామోజు మురళి, ఎండి బాబా, బిట్ల మనోహర్, నాంపల్లి వెంకట్ గౌడ్, పెద్దపల్లి శ్రీనివాస్, ముల్కల మనీష్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఎస్.కె షఫిక్, నిమ్మలబోయిన శ్రీను, దేశి సాయి పటేల్, మేడం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బొచ్చు చందర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొచ్చు చందర్ గారు గత కొద్ది రోజుల కిందట టూ వీలర్ బైక్ పై వెళుతున్న క్రమంలో చిన్న యాక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్లో కాలికి గాయాలవ్వడం వల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో మన ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు శ్రీ లిరేవూరి ప్రకాష్ రెడ్డిలి గారు వారి ఇంటికి వెళ్లి బొచ్చు చందర్ ను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం జరిగింది వారికి ధైర్యం చెప్పి ఆరోగ్యాన్ని మంచిగా కాపాడుకోండి చెప్పడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల, నడికూడా మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్, ఇనగాల రమేష్, ఉడుత సంపత్, కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, పంచగిరి హరి ప్రసాద్, కొక్కిరాల తిరుపతిరావు, కొలుగూరి రాజేశ్వరరావు, బొచ్చు రవి బొచ్చు జితేందర్, మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం, రెండో వార్డ్ కౌన్సిలర్ ఒంటేరు సారయ్య, మడికొండ సంపత్, బొచ్చు అనంత్, బొచ్చు శ్రీధర్, ఎకు రమేష్,ఎకు బొబ్బిలి, మచ్చ సుమన్, దిలీప్, మాచబోయిన రాజు, గొట్టే రమేష్, పసుల విజయ భద్రయ్య, లక్కం వసంత శంకర్, బొచ్చు జెమిని, పుట్టరాజు, గొట్టే రమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దామెర గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ...



ఎల్కతుర్తి ఎప్రిల్ 1(వుదయంప్రతినిది)ఎల్కతుర్తి మండలం దామెరా గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అర్ కుల సంఘం నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ చైర్మన్ మోరె బాపురావు మాట్లాడుతూ అరేకుల సంఘం ఇష్టదైవంగా భావించే ఛత్రపతి శివాజీ విగ్రహం దామెర గ్రామంలో ఏర్పాటు చేయడానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమి ని మోరె రవి,మోరె బాపురావు ఇచ్చినందుకు అర్ కుల సంఘం దామెర గ్రామ అధ్యకుడు ఇరువాల మల్లయ్య కుల సంఘం తరపునుండి కృతజ్ఞతలు తెలియజేశారు. హన్మకొండ జిల్లా కార్యదర్శి అంబిరు శ్రీనివాస్,విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు వారికేలా రాజేశ్వర్ రావు, కరట్లపల్లి నగేష్,వరికెల కృష్ణ,మురాల శ్రీనివాస్, వరికెల దామోదర్, మొరే రవీందర్, వరికెల బాపూరావు,గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువాల మల్లయ్య, ఉపాధ్యక్షులు ఆధార్ సండి శ్రీనివాస్, మాచన పల్లి రాజు,కరట్లపల్లి భూపతి,మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి,కడారి భిక్షపతి,కొమ్మిడి మహిపాల్ రెడ్డి,సాతురి భాస్కర్,చంద్రమౌళి,ప్రభాకర్, మంతుర్తి శ్రీకాంత్,మంతుర్తి సమ్మయ్య, రమేష్,అరె కుల సంక్షేమ సంఘ%శీ% సభ్యులు పాల్గొన్నారు...

## ప్రజల కోసం పనిచేసే నాయకుడికి కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుంది.


జిల్లా అధికార ప్రతినిధి తక్కెలపల్లికి శాలువాతో సన్మానం.



ఖానాపురం ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): ప్రజల కోసం పనిచేసే నాయకుడికి కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తిని సునీల్ తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావుకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక సహకారంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన తక్కలపల్లి రవీందర్ రావుని బుధరావుపేట ఎస్సీ యువజన కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి పూలబొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఇంకా ఉన్నత పదవులను చేపట్టాలని మనసారా కోరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్ కుమార్, యువజన నాయకులు బొల్లం హరీష్, గారె రవికుమార్, ఇదునూరి మహేష్, పిడికల వినయ్, అనపర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు పూలబొకే ప్రత్యేక కృతజ్ఞతలు.

### జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని మర్యాదపూర్వకంగా జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుర్నవల్లి పాఠశాలలో కెరీర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాము



సత్తుపల్లి ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి ): పాఠశాల విద్యానంతరం ఆసక్తి గల కోర్సులలో చేరి ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని, ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా స్థిరపడాలని ప్రముఖ విద్యావేత్త, కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ పుట్టా శ్రీనివాస్ కోరారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్నవల్లి యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి అధ్యక్షతన జరిగిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటిఐమరియు అగ్రికల్చర్ కోర్సులు ఉన్నాయని తమ తమ ఆసక్తులను బట్టి ఆయా కోర్సులలో చేరాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహార ధాన్యాల కొరత సమస్యను అధిగమించడానికి వ్యవసాయ శాస్త్రవేత్తగా, పునరుత్పాదక వనరులను, శక్తులను తయారు చేయడానికి ఒక మంచి ఇంజనీర్ గా, సైన్స్ రంగంలో కృషి చేసి ఒక మంచి వైద్యుడిగా అనేక రకాల మందులను తయారు చేసే శాస్త్రవేత్తగా, ఒక మంచి రాజనీతిజ్ఞుడు ఆర్థిక వేత్త పురావస్తు శాస్త్రవేత్త గా ఎదగడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వీటన్నింటితో పాటు బ్యాంకింగ్,రైల్వే, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్ తదితర కోర్సులు ఉద్యోగ భవిష్యత్తును కలిగి ఉన్నాయి. నర్సింగు, పారామెడికల్, ల్యాబ్ టెక్నాలజీ కోర్సులు కూడా స్వయం ఉపాధిని కల్పించే విధంగా ఈరోజు ఉన్నాయి. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కంప్యూటర్ సైన్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్ డాట్ నెట్ తదితర కోర్సులకు ఎంతో ఆదరణ ఉందన్నారు. మీరు మీకు అభిరుచి ఆసక్తి ఉన్న కోర్సులను ఎంచుకొని ఆ రంగాలలో కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం మనం ఎంచుకునే కోర్సు విషయంలో జాగ్రత్త పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ కృష్ణార్జునరావు శ్రీనివాసరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను, అధికారులను విమర్శించే స్థాయి నీకు లేదు...

### : బిఆర్ఎస్ కార్పొరేటర్ బాలాజీ నాయక్




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1,(వుదయం ప్రతినిధి ),ఉద్యమ నాయకులను, బిఅర్ఎస్ ప్రజా ప్రతినిధులను, అధికారులను విమర్శించే స్థాయి ఎన్ఎంసి బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ కు లేదని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్, బిఅర్ఎస్ ఉద్యమ నాయకులు బాలాజీ నాయక్ అన్నారు. ఆకుల సతీష్ పై వచ్చిన పత్రిక వార్తలపై తట్టుకోలేక ఆకుల సతీష్ అనుచిత వ్యాఖ్యలు చేయటం, బిఅర్ఎస్ ప్రజాప్రతినిధులను, అధికారులను విమర్శించటం సరికాదని ఆకుల సతీష్ మాట్లాడిన విధానం, బిఅర్ఎస్ నాయకులను బెదిరించటం, అంతు చూస్తామని అనడంపై బిఅర్ఎస్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ సతీష్ పై ప్రతికులాంగా వార్తలు రావటంపై తట్టుకోలేక తను పత్రికలను, విలేకరులను, అధికారులను, ప్రజా ప్రతినిధులను విమర్శించటం సరికాదని, తన నిజాయితీని, తప్పుడు వార్తలను ఖండించి ప్రజానాయకుడిగా నిజం నిరూపించుకోవాలని తెలిపారు. అభివృద్ధికి అడ్డు పడుతూ ప్రజా ప్రతినిధులను విమర్శించటం మానుకోవాలని, అక్రమాలపై, కబ్జాలపై పిర్యాదులను చట్ట పరంగా నిరూపించాలని అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం మంచి పద్ధతి కాదని అన్నారు. సరియైన ఆధారాలు లేకుండా అధికారులను ప్రజాప్రతినిధులను, ఉద్యమ నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదని వ్యక్తిగతంగా దుశించటం, పరువు ప్రతిష్టకు భంగం చేకూర్చడంపై బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా ఆకుల సతీష్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకులు జలగం చంద్రయ్య, రాంనర్సయ్య, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం విడుదల చేసిన. జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి )మంమానీయుల మాసోత్సవంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రంను జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర కు సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వరంగ సంస్థలను సహజ వనరులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ పరం చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు శ్రీనివాస్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, జగదీష్, దడవాయి నర్సింహులు, నంబర్ నర్సింహులు, చిన్నపాడు ఆంజనేయులు, జంగం శేఖరయ్య, మాల మహానాడు నాయకులు బంగి నవీన్, భీసన్న, సుదర్శన్, గార్లపాడు నర్సింహులు, తదితరులు ఉన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన - ఎంపీడీవో నిరంజన్ వలి



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డులో సోమవారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో నిరంజన్ వలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని అదేవిధంగా రైతులు నాణ్యతమైన ధాన్యాన్ని తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పకీరయ్య, మార్కెటింగ్ సూపర్వైజర్ శివకుమార్, ఏఈఓ మనిషా, సీసీలు వెంకటేశ్వర్లు, భాస్కర్, ఎమ్మెస్ అధ్యక్షురాలు లక్ష్మి, వివో అధ్యక్షులు పావని, అనిత, వివోఏలు శిరీష, శ్యామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు మహోత్సవంలో మక్తల్ ఎమ్మెల్యే



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి) బండారు మహోత్సవ వేడుకలలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండలం పెద్దజట్రం శ్రీ బీరప్ప-శ్రీ యల్లమ్మ దేవి బండారు మహోత్సవాల వేడుకలు గత రెండు రోజుల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు బండారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశి చంద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు విష్ణుష్ రెడ్డి, గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఏ.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్,లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలి : కలర్ సత్తన్న గౌడ్.



కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): సర్వాయి పాపన్న 314 వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2 మంగళవారము ఉదయం 9 గంటలకు అలుగునూర్ మానేరు బ్రిడ్జి పై ఉన్న సర్వాయి పాపన్న విగ్రహం వద్ద 314 వర్ధంతి సభ నిర్వహించనున్నామన్నారు. బహుజనులు,గౌడ కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క వర్ధంతి సభను విజయవంతం చేయవలసిందిగా అయన కోరారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాల వద్ద వర్ధంతి సభలను నిర్వహించాలని, విగ్రహాలు లేని చోట ఫోటోలు ఏర్పాటు చేసుకొని వర్ధంతి సభను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘం స్టేట్ సెక్రటరీ జనరల్ కోడూరి పరశు రాం గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పిల్లి మహేష్ గౌడ్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి గొడిసెల రమేష్ గౌడ్, గొడిశల సతీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థానీ సమాజ్ అధ్వర్యంలో శీతల్ ఉత్సవం

కామారెడ్డి జిల్లా మద్నూర్ ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో సోమవారం ఉదయం రాజస్థానీ సమాజ్ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ తర్వాత సరిగ్గా వారం రోజులకు 'శీతల్ ఉత్సవం' చేపడతామని, ఈ రోజు గ్రామ దేవత పోచమ్మ ఆలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి అందరూ సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ రోజంత నిన్న వండిన చల్లటి వంటకాలు భూజించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది..



## బిజెపి ఎస్సీ మోర్చా మండల నూతన కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండల పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చ సమావేశం నిర్వహించారు. ఎస్సీ మోర్చ మండల నూతన కమిటీని ప్రకటించిన ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు మేడి సాగర్ ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ మండల నూతన కమిటీను ఎన్నుకోవడం జరిగింది నూతన మండల ప్రధాన కార్యదర్శిలు గా కొంగరి శంకర్ గజ్జెల్లి మధు కార్యదర్శిలు గా.రాజు కొంగరి ముప్పిడి సాయికిరణ్ బూడిద సైదులు పతేపురం ముత్యాలు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజ్ కాశినాధ్ జిల్లా నాయకులు బొబ్బలా ఇంద్రారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి ఆత్మకూరు గ్రామాశాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య కార్యదర్శి బూడిద నర్సింహా బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్ బీజేవైఎం మండల అధికార ప్రతినిధి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగిలి రావు ఆదేశాలతో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ కమిటీలను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా ఏర్పాటు చేయగా కమిటీలకు సంబందించిన నియామక పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లడుతూ మహిళల అన్ని రంగాల్లో ముందుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఒక్క మహిళకు వివరించి అందరికి పథకాలు అందేలా చూడాలని, రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫియా బేగం, సెక్రటరీ జాజుల రమ్య, అన్ని డివిజన్ల మహిళా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో జన్మదిన వేడుకలు



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)వైద్య ఆరోగ్య శాఖలో కొంతమంది ఉద్యోగులకు ఫోటోలపై ఉన్న మక్కువ అంతా ఇంతా కాదు. ఎవరి పిచ్చి వారికానందం అన్నట్టుగా అది వాళ్ళ పర్సనల్ విషయం. కానీ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సుమారు 60కి పైగా శాఖలు ఉండగా అందులో వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కొంతమంది ఉద్యోగుల తీరు వర్ణనాతీతం. కలెక్టరేట్ సముదాయంలో ఫోటోలు దిగడంలో ఆ శాఖలో పనిచేసే ఉద్యోగుల రూటే సపరేటు అంటున్నారు మిగతా శాఖల ఉద్యోగులు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం ఏంటంటే మార్చి 18న వైద్య శాఖలో పనిచేసే ఓ ఉద్యోగి జన్మదిన వేడుకలు ఘనంగా ప్రభుత్వ కార్యాలయంలో అది కూడ జిల్లా ఉన్నతాదికారులు ఉన్న సముదాయంలో కేకులు తెచ్చి కట్ చేయించడం ఏ శాఖ వారైనా చేయగలరా అంటే అది కేవలం ఒక వైద్య ఆరోగ్య శాఖ వారే అలా చేయగలరు అంటున్నారు. ఎందుకంటే ఆ శాఖలో వారిని అడిగేవారు ప్రశ్నించేవారు కరువంటున్నారు. జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు ఒక వ్యక్తికి సంబంధించినవి, ప్రభుత్వ శాఖలకు సంబంధించినవి కావు. కాబట్టి అలాంటివన్నీ ఉద్యోగ సమయం పూర్తి అయ్యాక కార్యాలయం లో కాకుండగా బయట ఆత్మీయులు, సన్నిహితుల మధ్యన చేసుకునేలా ఉండాలి తప్ప ఇలా ప్రభుత్వ కార్యాలయాల్లో చేయడం తప్పు అంటున్నారు నెటిజన్లు. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయంలో ప్రయివేటు కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోకపోతే ఇంతింతై, వటుడింతై అన్నట్టుగా ఈరోజు జన్మదిన వేడుకలు, రేపు పెళ్లిరోజు వేడుకలు, ఆ తర్వాత విందులు ఇలా అన్నీ ఒకదాని వెనక ఒకటి చేసుకుంటూ పోయిన ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు కొంతమంది, పట్టణ ప్రజలు, నెటిజన్లు.

## కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

సికింద్రాబాద్ కంటోన్మెంట్, ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని మహేంద్ర హిల్స్, రవి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. సమావేశంలో కంటోన్మెంట్ కంటెస్టడ్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నిలబడుతున్న తనకు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే ఇవ్వాలి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి) ఉపాధి హామీ పథకములో మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప డిమాండ్ చేశారు.

సోమవారం కోటకొండ గ్రామ ము పరిధిలో నర్సప్ప పల్లి చెరువు (ఈడిగివారి కుంట) లో జరుగుతున్న ఒండ్రుమట్టి పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు.అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలన్నారు. కూలీలకు అందే సౌకర్యాల గురించి వారికి అందుతున్న కూలీ డబ్బులు వారికి ప్రభుత్వం నిర్ణయించిన కూలీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పని చేసే ఉపాధి కూలీలకు మస్టర్లు,పేస్లిప్ లు ఇవ్వడం లేదని దీని వల్ల వారికి ఎంత కూలి పడుతుందో కూడా తెలుసుకునే అవకాశం లేదని, కూలీల ఖాతాలలో డబ్బులు పడకపోతే అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడానికి ఆధారం కూడా ఉండదని అన్నారు. కూలీలకు పనిచేసే ప్రదేశాలలో మంచినీరు,సేద తీరడానికి టెంటు అదేవిధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రధమ చికిత్స పెట్టె కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు,గత సంవత్సరం పని చేసిన ఉపాధి కూలీల డబ్బులు ఇప్పటికీ పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభమై ఐదు వారాలు గడిచిన ఇప్పటికి ఒక్క రూపాయి కూడా కూలీల ఖాతాలో పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పని చేసిన 15 రోజుల లోపు కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, కానీ ఇప్పటి వరకు కూలీల ఖాతాలలో డబ్బులు జమ చేయడం లేదన్నారు, గ్రామీణ ఉపాధి హామీ పనిలో కనీస కూలి 277 ఉంది.సంఘం పోరాటం ఫలితంగా 300రూ పెరిగింది. ఇప్పటికీ 150 రూపాయలు కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలకు సంబంధం లేకుండా 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీకి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. ప్రభుత్వాలు కులీల ఖాతాలలో డబ్బులు జమ చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నదని విమర్శించారు. చాలా మంది కూలీలకు జాబ్ కార్డులు లేవని వారు పని చేసిన వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని కాబట్టి కొత్త జాబ్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

వేసవికాలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సు 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 10లక్షల రూ .లు ఇన్సురెన్స్ చేయాలని డిమాండ్ చేశారు.కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, పనిముట్లు ప్రథమ చికిత్స కిట్టు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాలకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి దస్తప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా నాయకులు కృష్ణయ్య, చెవుల భగవంతు, తీగల రఘు, వేపూరి సుజాత, ప్యాట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడం కోసమే కరీంనగర్ లో రైతు దీక్ష

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్.



కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి):రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు , మొద్దు నిద్రలో ఉందని , ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి , రైతులకు భరోసా కల్పించడానికి మంగళవారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడుతున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మొదటినుండి రైతుల కొసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజెపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజెపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో కెసిఆర్ పర్యటన



కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిన పంటలను పరిశీలించి రైతుకు బాసటగా నిలిచేందుకు ఏప్రిల్ 5న బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కరీంనగర్ పర్యటనకు రానున్నారని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.. ఆదివారం కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ నివాసంలో కెసిఆర్ పర్యటన ఏర్పట్లలో భాగంగా అభ్యర్థి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పలువురు నాయకులతో ఎమ్మెల్యే గంగుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతు అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ పొలంబాట పట్టారని . ఇందులో భాగంగా ఏప్రిల్ 05 న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకొనున్నారని ..ఎండిపోయిన పంటలను పరిశీలించి .. పొలాల వద్ద రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారని . అన్నదాతలకు ధైర్యాన్నిచ్చి భరోసా కల్పించనున్నారని వెల్లడించారు .. ఇందులో భాగంగానేరుగా కరీంనగర్ నియోజకవర్గం లోని మొగ్దుంపూర్ గ్రామంలో ఎండిపోయిన పొలాలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకుంటారని అనంతరం చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి.. సిరిసిల్ల పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహిస్తారని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు , గెల్లు శ్రీనివాస్ యాదవ్ గ్రంథాలయ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి గడ్డం చుక్కారెడ్డి ధ్యావ మధుసూదన్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్ అజిత్ రావు సిద్ధం వేణు జక్కుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అడవితల్లి కడుపులో కార్చిచ్చు ఆహుతి అవుతున్న అటవీ సంపద.?



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) అడవితల్లి కడుపులో కార్చిచ్చు ఆహుతి అవుతున్న అటవీ సంపద అని పర్యవేక్షించాల్సిన అధికారులు ఉన్నట్లు లేనట్లా అని పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి అటవీ ప్రాంతంలో అడవి అగ్నికి ఆహుతైంది మహాదేవపూర్ మండల కేంద్రం నుండి కాళేశ్వరం కు వెళ్లే మార్గమధ్యంలోని అటవీ ప్రాంతం వృక్ష సంపదతో కళకళలాడుతోంది. అయితే అడవిలో మంటలకు వందలాది చెట్లు అగ్నికి ఆహుతి ఐ అటవీ సంపద బూడిద పాలు అయినట్లు వృక్షాలు కాలిపోవడంతో బూడిద మిగిలింది.అటవీ వన్యప్రాణులు ప్రాణాలు సైతం మంటలో కాళీ బూడిద అయినట్లు. ఖరీదైన అటవీ సంపద ఈ అగ్ని కీలల్లో చిక్కుకుని మాడిపోతుండటంతో.సమీపంలోని ఒ గ్రామానికి చెందిన ప్రజలు భయాందోళనకు గురైనట్లు పలువురు గ్రామ ప్రజలు తెలిపారు కొంతమంది తమ వికృతానందం, స్వార్థం కోసం పచ్చని అడవికి నిప్పు పెడుతున్నారు అని దీంతో అటవీ ప్రాంతం బూడిదగా మారుతోందని వన్యప్రాణులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నాయి అని. ప్రతీ ఏడాది నిత్యకృత్యంగా మారిన మహాదేవపూర్ రేంజ్ పరిధిలో ఈ పరిస్థితికి కారణం ఎవరు?అని అటవీ ప్రాంతం నుండి స్థానిక ప్రజలు గృహ అవసరాల కోసం చిన్న చీపురు పుల్ల తీసుకువచ్చిన చట్టాలను ముందుకు తీసుకువచ్చి నానా హంగామా చేసి ప్రజలకు ఇబ్బంది పెట్టే సంబంధిత శాఖ అధికారులు అటవీ ప్రాంతంలో అడవి సంపద అగ్నికి ఆహుతి అయినప్పుడు వారి పరిరక్షణ ఎక్కడ అని సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ ఉంటే అడవి తల్లి అగ్నికి ఆహుతి అయి అటవీ సంపదకు నష్టం వాటిల్లుతదా అని స్థానిక ప్రజలలో అధికారుల తీరుపై పలు రకాలుగా చర్చ సాగుతోంది.అటవీశాఖ అధికారులు నిఘాపెట్టి, ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలతోపాటు పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు కోరుతున్నారు. అడవులు అభివృద్ధి చెందడానికి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టే ప్రభుత్వాలు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వాటి నివారణ చర్యలకు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.?

## మృతుని కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : ఆత్మకూరు మండలంలో పల్లెపహాడ్ గ్రామంలో మామిడి రాములమ్మ ఆదివారం రోజున సాయంత్రం సమయంలో మరణించడం జరిగినది వారికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను గ్రామశాఖ అధ్యక్షుడు వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం...



అనంతగిరి, ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి):అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని మూడవ వార్డులో త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామానికి చెందిన రెడ్డబోయిన నీరేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జనం సాక్షి తో వారి సమస్యను పేర్కొన్నారు. గడచిన వారం నుండి నీరు రావడంలేదని, అదేవిధంగా ఇండ్లలో పేరుకుపోయిన చెత్తను కూడా తీసుకు వెళ్ళటం లేదని ఇదే విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## దళిత బంధు యూనిట్ల అమ్మితే కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):ఖమ్మం జిల్లా చింతకాని మండలం నందు 25 గ్రామపంచాయతీలకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన యూనిట్లు మీద వచ్చిన వాహనాలను ఇతరులకు అమ్మితే జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అట్టి వివరాలను సేకరించి సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. దళిత బంధు పథకం యూనిట్లను సద్వినియోగం చేసుకోకుండా అమ్ముకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## తిరుమలాయపాలెం మండలంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పర్యటన



పాలేరు ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు కానుకగా అందించారు.పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీరాతండా గ్రామంలో బోడ కృష్ణ -కవిత ల కుమార్తె వివాహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరైనారు . అదేవిధంగా మరొక నూతన వధూవరులు ఈశ్వరి-కళ్యాణ్ ను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో నిఖిల్ ప్రతిభ...

### స్కెచ్చింగ్ కాంపిటేషన్ విభాగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్...



అనంతగిరి,ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి):అనంతగిరి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన దార్ల నిఖిల్ స్కెచ్చింగ్ కాంపిటేషన్ విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించారు. హుజూర్నగర్ పట్టణంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్న నిఖిల్ సెప్టెంబర్ నెలలో నిర్వహించిన పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో బ్రౌన్ మెడల్, జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిఖిల్ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఫిత్రా..పరమార్థం



కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి):పవిత్ర రమజాన్ మాసంలో ఆచరించబడే అనేక ఆరాధనల్లో 'ఫిత్రా" ఒకటి. ఫిత్రా అన్న పదం ఇఫ్తార్ నుండి వచ్చింది. ఫిత్ అంటే శాబ్దిక అర్థం ఉపవాస విరమణ అన్నమాట. 'సదఖయే ఫిత్' అంటే రోజా విరమణకు సంబంధించిన దానం అని అర్థం. ధర్మ శాస్త్ర పరిభాషలో "సదఖయే ఫిత్' అంటే ఉపవాస దీక్షలు పాటించేటప్పుడు జరిగిన లోపాలకు, పొరపాట్లకు పరిహారంగా రమజాన్ నెలలో విధిగా చెల్లించవలసిన దానం అన్నమాట. రోజాలు విధిగా నిర్ణయించిన నాటి నుండే ఫిత్రాలు కూడా తప్పనిసరిగా చెల్లించాలని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆదేశించారు.ఆ కాలంలో ప్రజలు ముఖ్య ఆహారంగా వినియోగించే పదార్థాలనే పరిగణనలోకి తీసుకొని ఫిత్రాలు చెల్లించేవారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(ర) ఇలా చెప్పారు: "ప్రవక్త వారి కాలంలో మేము ఈదుల్ ఫిత్ (పండుగ) దానంగా ఒక 'సా' పరిమాణమంత పదార్థాలను ఇచ్చే వాళ్ళం. ఆ కాలంలో యవలు, ఎండుద్రాక్ష, ఖర్జూరం, జున్ను తదితరాలు ముఖ్య ఆహార పదార్థాలుగా ఉండేవి."'సా' అంటే పావుతక్కువ రెండు శేర్లు మారిన కాలాన్ని, నేటి పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ఏ రూపంలో అయినా ఫిత్రాలు చెల్లించవచ్చు. ఫిత్రాల వల్ల రెండు రకాల లాభాలున్నాయి. ఒకటి రోజాలను ఎంత నిష్టగా పాటించినా, మానవ సహజ బలహీనత వల్ల ఏవో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. వాటికి పరిహారంగా ఈ ఫిత్రాలు ఉపయోగపడతాయి. వీటి వల్ల రోజాలు పవిత్రతను, పరిపూర్ణతను సంతరించుకొని స్వీకార భాగ్యానికి నోచుకుంటాయి.

రెండు– ఫిత్రాల వల్ల సమాజంలోని పేద, బలహీన వర్గాలకు కాస్తంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. తద్వారా వారు కూడా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోగలుగుతారు. ఈ కారణంగానే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాన్ని 'తూమతుల్లిల్ మసాకీన్' అన్నారు. అంటే 'దీనులు, నిరుపేదల భృతి' అని అర్థం.అందుకే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాలను ఉపవాసులకే పరిమితం చేయకుండా, ఈ పరిధిని విస్తరించారు. అంటే ఉపవాసం ఉన్నా లేకపోయినా అందరూ ఫిత్రా చెల్లించాలి. కుటుంబంలో ఎంత మంది ఉంటే, వారందరి తరఫున కుటుంబ యజమాని ఫిత్రా చెల్లించాలి. పండుగ నమాజు కంటే ముందు జన్మించిన శిశువు తరపున కూడా తల్లిదండ్రులు ఫిత్రా చెల్లించాలి. పండుగ కంటే ముందే ఈ బాధ్యత నేరవేర్చుకోవాలి. కనీసం ఒక వారమో, మూడు నాలుగు రోజుల ముందో చెల్లిస్తే లబ్దిదారులు పండుగ సామగ్రి కొనుక్కోవడానికి వీలుగా ఉంటుంది. పండుగ సంతోషంలో అందరినీ భాగస్వాములను చేయడమే గదా అసలు ఉద్దేశ్యం. ఆహార పదార్థాలు, వస్త్రాలు, నగదు ఏ రూపంలో అయినా ఫిత్రా చెల్లించవచ్చు. కనుక పవిత్ర రమజాన్ మాసంలో చిత్తశుద్ధితో అన్ని రకాల ఆరాధనలు ఆచరిస్తూ, ఫిత్రాలను కూడా బాధ్యతాయుతంగా నెరవేర్చాలి. ఈ పవిత్ర నెలలో ఏదో ఒక రకంగా, ఎంతోకొంత ప్రయోజనం చేకూర్చి, తమ పరిధిలో కొందరి మోముపైనైనా చిరునవ్వులు చూడగలిగితే అంతకంటే మహా భాగ్యం ఇంకేముంటుంది. అల్లాహ్ అందరికీ రమజాన్ మాసాన్ని సద్వినియోగం చేసుకునే సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుందాం.

"ముఫ్తి మహమ్మద్ ఫియాస్ మొహియుద్దీన్,
మజ్లిస్ తహాఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు..హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ.. ప్రిన్సిపాల్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, రేకుర్తి కరీంనగర్

# ఒకే వేదిక మీదకు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలు

## -విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ఐక్యతా నినాదం




హైదరాబాద్,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి, వారిని ఐక్యపరిచే లక్ష్యంతో, హైదరాబాద్ హనుమాన్ టెక్డి బిసి హాల్లో "విశ్వబ్రాహ్మణుల కీలక సమస్యల" పై జరిగిన 'రౌండ్ టేబుల్ సమావేశం' విజయవంతంగా ముగిసింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు జడ్జి (అవిభాజ్య ఆంధ్రప్రదేశ్) మరియు సభాధ్యక్షులుగా బెంగళూరు నుంచి విచ్చేసిన డాక్టర్ కశ్యప్ దాకోజు వ్యవహరించారు.అమెరికా నుండి విచ్చేసిన వినోద్ కుకునూరు (వ్యవస్థాపకులు కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ మరియు కమిటీ సభ్యులు గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, మరియు వరప్రసాద్ గురజాపు గారు (విశ్వకర్మ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కమిటీ సభ్యులు) ఈ సమావేశం లో విశిష్ట అతిథులు గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ విద్యానిధి కి వినోద్ కుకునూరు లక్ష రూపాయల చెక్ విరాళంగా అందజేశారు. ప్రకాశం జిల్లా మార్టూరులో నిర్మిస్తున్న అమ్మ ఆశ్రమానికి విరాళంగా గౌరవ దాతల సహకారం తో వెస్సో ట్రస్ట్ తరపున అధ్యక్షుడు బంగారు తాతారావు 30,366 రూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు చింతాడ నరేంద్ర కుమార్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పెంటా శ్రీనివాస చారి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ప్రతినిధులకు, వారి సలహాదారులకు, గౌరవ దాతలకు, "సృజన కారులు" పక్షపత్రిక ఎడిటర్ కొత్తపల్లి సీతారామ్ ఆచార్య, నిర్వాహకులు నక్కా సుధాకర్, పాల్గొన్న గౌరవ అతిథులు అందరకూ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# సుభాష్ పత్రీజీ ఆశయాలు నెరవేర్చాలి

## బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్



సంగారెడ్డి ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): ధ్యానం అనేది అత్యంత శక్తివంతమైనది ధ్యానం ద్వారా మనం ఏది అనుకుంటే అది సాధించవచ్చునని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ఇన్సెంట్ ఎనర్జీ పిరమిడ్ మెడిటేషన్ సెంటర్ ను కృష్ణ మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సదాశివపేట పట్టణంలో మరియు ప్రతి మండలంలో పిరమిడ్ ఆకృతిలో గ్రంథాలయాల నిర్మాణల ఏర్పాటుకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ప్రజల్లో సంపూర్ణమైన ప్రశాంతతను పిరమిడ్ ధ్యానం ద్వారానే నెలకొల్ప వచ్చునని పిరమిడ్ ధ్యానుల సమక్షంలో తెలియజేశారు. త్వరలోనే సదాశివపేట పట్టణం సిద్ధాపూర్ గ్రామంలో 180/180 మెగా పిరమిడ్ నిర్మాణ పనులు కొనసాగుతాయని అందుకు ధ్యానులందరూ తమ బాధ్యత వహించి పత్రీజీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని, పట్టుదలతో కష్టపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రచారక గౌరవ అధ్యక్షులు కరాటే మాస్టర్ అశోక్, రాయపాడు పిరమిడ్ కేంద్రం ధ్యానులు ప్రకాష్ మాస్టర్, సంగీత మాస్టర్, సంగప్ప మాస్టర్, విష్ణు మాస్టర్, రిపోర్టర్ రాజు, మరియు సదాశివపేట పట్టణ ధ్యానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైల పాదయాత్ర భక్తులకు అన్నదాన కార్యక్రమం



అలంపూర్ ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ మున్సిపాలిటీకి చెందిన రంగు వంశీకృష్ణ, రంగు గౌతమ్ లు శ్రీశైల పాదయాత్ర చేస్తున్న భక్తులకు సోమవారం వారి పొలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి తండ్రి రంగు పూల రమేష్ 2014 నుండి 7 సంవత్సరాలు వరుసగా అన్నదాన కార్యక్రమం కొనసాగించారు. సోమవారం కర్నూల్ రోడ్ నందు వారి తండ్రి. కీ. శే. రంగు పూల రమేష్ జ్ఞాపకార్థం వారి పొలంలో అయిజ ఎస్ఐ విజయ భాస్కర్ ను ముఖ్య అతిథిగా పిలిచి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ విజయ భాస్కర్ మాట్లాడుతూ తండ్రి అడుగుజాడలలో నడుస్తూ శ్రీశైల పాదయాత్రికులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయ మన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందని ఎస్ ఐ తెలిపారు. అదే ఆనవాయితీ గత మూడు సంవత్సరాల నుండి కొడుకులు వంశీకృష్ణ, గౌతమ్ లు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె.సురేష్, అమర్, మునిస్వామి, రామకృష్ణ, తులసి రాం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

## ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి) పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలపై అలసత్వం వద్దని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, విధులు నిర్వహించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

# తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ కమిటీ.

## డిసిసి స్పోక్స్ పర్సన్ తక్కలపల్లి రవీందర్ రావు ను సన్మానించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ.



నర్సంపేట ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియామకయమైన తక్కలపల్లి రవీందర్ రావు ను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు రాజేందర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తక్కలపల్లి రవీందర్రావు గత 25 సంవత్సరాలు క్రితం దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పిఎసిఎస్ చైర్మన్గా ఖానాపురం ఎంపీపీగా కొనసాగి మాధవ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం కన్వీనర్ గా కొనసాగుతూ వారి యొక్క పనితీరుకు పార్టీ విధేయతకు ప్రభుత్వం ఉన్నా లేకున్నా మాధవ రెడ్డి అనుచరుడుగా కొనసాగుతున్న క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచనల మేరకు పిసిసి ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడడం విధేయతకు మాధవ రెడ్డి ఇచ్చే గుర్తింపు అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను రవీందర్రావు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, దూడల సాంబయ్య, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మసూద్, నర్సంపేట నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా, మాజి వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పట్టణ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్ గౌడ్, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, లక్కాసు రమేష్, దండెం రతన్ కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, గోపు మహేందర్ రెడ్డి, ఎరుకల రమేష్, ఎండి అయూబ్ ఖాన్, కుమార్, దేశి సాయి పటేల్, కుసుమ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలపై స్పందించిన నాయకులకే మా మద్దతు

## స్పష్టం చేసిన తెలంగాణ వంజరి సేవా సంఘం



హైదరాబాద్,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): కొందరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తమ కుల సమస్యలపై గలమెత్తిన పార్టీలకు నాయకులకు తమ మద్దతు ఇస్తామని తెలంగాణ వంజరి సేవా సంఘం ప్రకటించింది. ఈరోజు సికింద్రాబాద్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో, 75 సంవత్సరాలుగా పేదరికంలో కునారిల్లుతున్న వంజర్లకు ఎటువంటి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది దక్కలేదని, ఎస్టీలలో ఉన్న రిజర్వేషన్ తొలగించి బీసీ(డి ) జాబితాలో బలవంతంగా కలిపి వంజరుల పట్ల మరణ శాసనం లిఖించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ అన్యాయాన్ని సవరించడానికి, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒకే దేశము– ఒకే ప్రజా– ఒకే చట్టం విధానాన్ని అవలంబిస్తామని ప్రకటించిందని అదే తరహాలో ఒకే కులం ఒకే రిజర్వేషన్ ఉండాలని మహారాష్ట్ర తరహా డిఎన్టి రిజర్వేషన్ వంజర్లకు దక్కాలని దేశవ్యాప్తంగా ఉన్న వంజరులకు ఒకే రిజర్వేషన్ విధానం అవలంబించాలని వారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 17 బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లుగానే వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో నిరుపేద జీవనం సాగిస్తున్న వంజర్లను ఆదుకోవడానికి ప్రత్యేక పథకం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

తమ సమస్యల పట్ల స్పందించిన నాయకులకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని, ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు ఎదగని హరినాథ్, ఏమికే సూర్యనారాయణ,కార్యదర్శి దౌరే గంగరాజు, నాయకులు కాలేరు సురేష్, వంజరి టుడే ఎడిటర్ కాలేరు రూపా జ్యోతి ఎదగను సాయి, రత్న మల్లు తదితరులు పాల్గొన్నారు

# వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో జి కిషన్ నాయక్



రాయపర్తి ఏప్రిల్ 1( వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. మండలంలోని పెర్కవేడు గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో జి కిషన్ నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ రైతులకు మండు వేసవి నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్, తాగునీటి సదుపాయం, విద్యుత్ సదుపాయం, కల్పించాలని తెలిపారు. అకాల వర్షాలు ఈదురు గాలులు నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఇతరత్రా దెబ్బతినకుండా టార్పాలిన్లు ఎలక్ట్రానిక్ కాంటా తేమ కొలిచే యంత్రాలు ప్యాడి క్లీనర్లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్, సీసీ దేవేంద్ర, రైతులు జాటోత్ హమ్య నాయక్, బండి కుమార్, భాస్కర్, వెంకన్న, యాకయ్య , సిఎ లు , పంచాయతీ కార్యదర్శి, కారబర్ గారే ఉపేందర్ , మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## డిఆర్డిఓ కౌసల్య దేవి



వర్ధన్నపేట ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని డిఆర్డిఓ కౌసల్య దేవి తెలిపారు. సోమవారం మండలంలోని ఇల్లందలో గల వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో బృందావన మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా వ్యవసాయ అధికారి ఉష దయల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ రైతులు ఇసుక, మట్టి, తాలు లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకొని వచ్చి నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా 9 మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎం భవాని, ఎంపీడీవో వెంకటరమణ, ఏపీఎం వేణు సీసీలు గోలి కొమురయ్య రమేష్ అనిల్ మండల అధ్యక్షులు అరుణ కార్యదర్శి తుల్లా శ్రావణి కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, రేవతి బోయిన రజిత బొమ్మెర పద్మ గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మౌనిక నజీమా స్వప్న జిపి, మార్కెట్ కార్యదర్శులు వివోఏలు కత్తి స్రవంతి పద్మ రమ్య శోభ ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమావేశం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి) నేడు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు 2వ తేదీన ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణకు విధులు కేటాయించిన నోడల్ అధికారులు, పోలీస్, అటవీ, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ అధికారులతో పాటు స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్, సెక్టార్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలకు నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపు. లేదని, సమావేశానికి గైర్హాజరైతే ఎన్నికల సంగ నిబంధనలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరగాలి



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు, ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ రాజు అన్నారు. సోమవారం గద్వాల మండలంలోని సోమవారం జమ్మిచేడు గ్రామ హెచ్ డబ్ల్యు సి లో ఉప్పేరు వైద్యాధికారి, డాక్టర్ రాజు ఆధ్వర్యంలో నెలసరి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముఖ్యంగా వడదెబ్బల గురించి ప్రతి గ్రామాల్లో అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. వడదెబ్బ తగిలినట్లైతే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్ అందిస్తూ, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరగాలని సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెచ్ఈఓ రవిచందర్, సూపర్ వైజర్ విజయ్ భాస్కర్, వారి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో కూడిన భక్తితోనే భగవత్ సాక్షాత్కారం

- ప్రతిఫలాపేక్ష లేని దాతృత్వంలో భగవంతుడుంటాడు.
- దాన గుణంతోనే- భగవద్దర్శనం.
- ఆధ్యాత్మిక ధార్మిక సమ్మేళనం లో భగవాన్ శ్రీ రామదూత స్వామి.





హైదరాబాద్,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): ఋజువర్తన ,దాన గుణం,నిబద్ధతతో జీవించే ప్రతి మనిషిలో దైవత్వం దాగి ఉంటుందని శ్రీ రామదూత స్వామి అన్నారు.అనవసరమైన కోరికలతో ,స్వార్ధ చింతనతో కుటుంబాలలో అశాంతి పెరిగిపోతున్నదని ఆయన పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఆధ్యాత్మిక, ధార్మిక సమ్మేళనం ఘనంగా నిర్వహింపబడింది.సువర్ణ లక్ష్మీ దాంపత్య వ్రతం,వేణు దత్తాత్రేయ అభయ మాల ధారణ,దీక్షలు మున్నగు ప్రత్యేక పూజలను భగవాన్ శ్రీ రామదూత స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సతీ సమేతంగా పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు.వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఈటెల రాజేందర్, దాసోజు శ్రావణ్,బూడిద బిక్షమయ్య గౌడ్, MNR గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, వైద్య నిపుణులు,విద్యాసంస్థల అధిపతులు,న్యాయవాదులు ధార్మిక వేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నంత వరకు వేద మంత్రోచ్ఛరణలతో అక్కడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లినట్లుగా ఉంది.భక్తుల భజనలతో, భగవత్ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఎక్కడా ఏ లోపం రాకుండా భోజన ఏర్పాట్లను,ఇతర సౌకర్యాలను నిర్వాహకులు చక్కగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి భగవాన్ శ్రీ రామదూత గారు ప్రసంగించారుగత మూడేళ్ళుగా హిమాలయాలలో అనేక బీజాక్షర మంత్రాలను ఉచ్చరిస్తూ నిర్వహించిన యజ్ఞ ఫలితాన్ని ప్రజలకు ధారపోస్తున్నట్లు తెలిపారు.ప్రతి మనిషి తాను జీవించి ఉన్నంతవరకు సాటివారికి సహాయపడటంలో ముందుండాలని ఆయన అన్నారు.అనేక బీజాక్షర మంత్రాలను రాగయుక్తంగా పాడుతూ ,వాటి గొప్పదనాన్ని తెలియజేస్తూ, భక్తులకు సన్మార్గాన్ని బోధించారు.

# పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహణ

**పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి::జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): సోమవారం నాడు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు. రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఈ రోజు ఉదయం (350) మంది, మధ్యాహ్నం (350) మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్ధమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు - పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



యాదాద్రి భువనగిరి / భువనగిరి ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): భువనగిరి SV హోటల్లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ బకాయిలు 7200 కోట్లు విడుదల చేయాలి లేనియెడల కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు అన్నారు బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ 100 రోజుల్లోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడు మీద ఉన్నప్పుడు ఓడ మల్లన్న ఒడ్డు దిగాక బోడి మల్లన్న అన్నట్లుగా ఉన్నది ఈ ప్రభుత్వ పరిస్థితి 100రోజుల్లో రాజీవ్ గాంధీ ఇందిరాగాంధీ విగ్రహాలు వచ్చినాయి గాని విద్యార్థుల సమస్యలు తీరలేదు లోక్సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీజేపీ 6 బీఆర్ఎస్ 4, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 2 టికెట్లు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు అన్ని పార్టీలు బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు బీసీ కార్పొరేషన్లను 56కు పెంచాలన్నారు తక్షణమే ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్ విద్యార్థుల సమస్యలు మరియు అన్ని రంగాల సమస్యలు పరిష్కరించాలన్నారు లేకుంటే లోకసభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అన్నారు ఈ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు రాసాల యాదయ్య గౌడ్, నల్లమాసం నాదం, ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు పరధిన్, మనోజ్, మురళి, యూసన్, హాయ్ కిరణ్, మల్లేష్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు నిబద్ధతతో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి : అదనపు కలెక్టర్



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) ఉద్యోగులు నిబద్ధతతో ప్రజలకు అందించే సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అదనపు కలెక్టరు (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు. గద్వాల పుర కార్యాలయంలో రెవిన్యూ అధికారిగా పనిచేసే పదవి విరమణ పొందిన రాములును సోమవారం ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో సన్మానించారు. రాములు శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.

# పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష సమావేశం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికలకు అవగాహన కలిగి ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్ లో జిల్లా అధికారలతో కన్వెర్జెన్స్ మీటింగ్ పై సమీక్షా చేస్తూ ట్రైనింగ్ టూ ఎలక్షన్ స్టాఫ్,పిఓ, ఏ పి ఓ లకు ఈనెల 2న టీఎస్ డబ్ల్యూఆర్ ఈ ఐ ఎస్ ఎర్రగుట్ట యాదగిర్ రోడ్ నారాయణపేట లో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలిఅని సూచించారు ఏపిక్ కార్డులు తీసుకోరావాలి అని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ లో ఏ పీ ఓ లు ఎపిక్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ



యాదాద్రి భువనగిరి / గుండాల ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): : గుండాల మండలంలోని గంగాపురం మరియు బురుజుబావి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారీ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సుమారుగా 300 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ యాకూబ్ %వాూ% ప్రవీణ్ గోపాలమిత్రలు గోవింద్ నరేశ్ ,శ్రీను కృష్ణ శేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- టిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ యాదాద్రి**



భువనగిరి / ఆత్మకూర్ ఎం,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు ఆదివారం ఎంపీ అభ్యర్థి మల్లేష్ ను కలిసి సన్మానించి మీ గెలుపుకు కృషి చేస్తానని భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు ఖాయమని వారు కొనియాడరు.

# సికింద్రాబాద్‌లో కేటీఆర్ పాదయాత్ర

అంబర్‌పేట, ,ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): అంబర్‌పేటలో మాజీ మంత్రి కేటీఆర్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేత, సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలదని, దానిని గెలిపించి పార్లమెంట్లో తెలంగాణ గొంతుక వినిపించేలా చేయాలని పిలుపునిచ్చారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్ నందు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న చిన్న జీయర్ స్వామి



మేళ్లచెరువు /హుజూర్నగర్ ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి):మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్ళచెరువు శ్రీనగర్ కాలనీ నందుశ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజన్ స్వామి వారి మంగళాశాసనములతోశ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి 26 వ బ్రహ్మోత్సవములలో భాగముగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవము శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు మరియు అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి స్వీయ పర్యవేక్షణలో కన్నుల పండుగ గా జరిగింది.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు మాట్లాడుతూస్వామి వారి కళ్యాణం మరియు స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాల ద్వారా భక్తులకు దైవ చింతన పెరుగుతుంది అని అలాగే ఈ శుభ కృత నామ సంవత్సరము లో అయోధ్య లో శ్రీ రామ మందిరం పునః నిర్మాణం ద్వారా శుభమైన సంవత్సరముగా అభివర్ణించారు.ఈకార్యక్రమము లలోమై హోమ్ ఇండస్ట్రీస్ గ్రూప్ చైర్మన్ దంపతులు జూపల్లి రామేశ్వర్ రావు, శ్రీ కుమారి, జూపల్లి వినోద్ రావు, భార్గవి దంపతులు, జూపల్లి రంజిత్ రావు-రంజితదంపతులు,జూపల్లి శ్యాము రావు,సంస్థ ప్రతినిధులు మునగాల రామ్మోహన్ రావు, అరుణ దంపతులు, యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, అనురాధ దంపతులు, హెచ్.ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ, తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ బి. రాజ గోపాల్ దంపతులు, శ్రీమతి శ్రీదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ నల్గొండ, శ్రీమతి హిమబిందు, ఇన్ స్పెక్టర్ అఫ్ బాయిలర్స్ హైదరాబాద్,పరిసర గ్రామ ప్రజా ప్రతి నిధులు, భక్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యలు పరిష్కరించండి

## : ఎస్ఎఫ్ఐ డిమాండ్




గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగం చొరవ చూపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల విద్యలో నాణ్యత ప్రమాణాలు దిగజారి ఎస్సీ, ఎస్టీ, బీసీలు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలు గా నిర్మాణంలో ఉన్న ఐటిఐకూ సొంత భవనం భవన నిర్మాణం జరగకుండా ఆపుతున్నారని దీనివల్ల సాంకేతిక విద్యను పేద వర్గాలకు దూరం చేసే కుట్ర జరుగుతుందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న బాలసదనం గత కొన్ని సంవత్సరాల క్రింద 120 నుంచి 130 మధ్యలో ఉన్న విద్యార్థుల సంఖ్య నేడు 20 నుంచి 30 సంఖ్యకు తగ్గడానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగానే సొంత భవనం నిర్మించకుండా అనాధలకు అణగారిన వర్గాలకు విద్యను దూరం చూసే కుట్ర జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకపోవడం వల్ల ఇప్పటికి కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాల్సిన దుర్మార్గ పరిస్థితి నెలకొని ఉందన్నారు. గురుకులాల్లో నాసిరకమైన భోజనం పెడుతున్నారని ఎక్కడెక్కడ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పీజీ కళాశాలకు అదనపు కోర్సులు ప్రవేశపెట్టకుండా కేవలం భవనం నిర్మించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు అని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లో ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను ప్రైవేట్ యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా ఆంజనేయులు, కో కన్వీనర్ గా శివ, సభ్యులుగా పరుశురాం, శైలేష్, ప్రదీప్, అనిల్, నిఖిల్, కిరణ్, రాకేష్, వినోద్, అనిల్, సూర్య, అర్జున్, దామోదర్ లతో 14 మందితో నూతన కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై విద్యారంగా ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమానికి ఎస్ ఎఫ్ ఐ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

## : జిల్లా అదనపు కలెక్టర్



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంఏయల్డి కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నాడు ఉదయం 6:00 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు ఫారం - 12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పి ఓ లకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సర ఆదాయ వివరాలు వెల్లడి



రామకృష్ణాపూర్,ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను 337.66 లక్షలు వసూళు జరిగాయని మున్సిపల్ కమీషనర్ మురళి కృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 11812 గృహాలకు గానూ ఆస్తి పన్ను 414.78 లక్షలు వసూళ్లు జరగాల్సిన ఉండగా 337.66 లక్షలు వసూళ్లు జరిగాయని ఇంకా రూ.77.12 లక్షలు బకాయిలు ఉన్నాయని తెలిపారు.

## ఘనంగా వైరా మున్సిపాలిటీ మొదటి చైర్మన్ నూతకాని జైపాల్ జన్మదిన వేడుకలు.

### -లయన్స్ క్లబ్ వైరా ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



వైరా ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):కరోనా అనంతరం ఎంతోమంది సరియైన పనులు దొరకక పనులు దొరికినప్పటికిని వారి ఆరోగ్య దృష్ట్యా సరిగా పనిచేయలేక ఆర్థిక పరిస్థితి సహకరించక సరియైన పోషణ లేక ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారని అటువంటి వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా మానవతా దృక్పథంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వైరా మున్సిపాలిటీ మొదటి చైర్మన్ సూతకాని జైపాల్ పుట్టినరోజు పురస్కరించుకొని కొంతమందికైనా సహాయం చేయాలి అనే ఉద్దేశంతో వారి సహకారంతో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, తాడికొండ రాము, సంకా శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, నరసింహ చారి ధరావత్ మంగయ్య, తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి)
మాదిగల ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కరెప్ప అన్నారు. సోమవారం నారాయణపేట లో జరిగిన పట్టణ మాదిగల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దశాబ్దాల కల అని అన్నారు.అందుకోసం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని అన్నారు.అయినప్పటికీ రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని నిర్లక్ష్యం చేశాయని అన్నారు.కానీ ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ కు మద్దతు ప్రకటించి కమిటీ వేశారని తప్పకుండా మాదిగల వర్గీకరణ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అయినప్పటికీ తమ డిమాండ్ నెరవేర్చే పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు మద్దతు ఇస్తామని ప్రకటించారు.పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక
నారాయణపేట పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా అరవింద్,ఉపాధ్యక్షుడు ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి భీమేష్,కార్యదర్శి ఏల్లప్ప,అధికార ప్రతినిధి వెంకటేష్,కోశాధికారి మహేష్,కార్యవర్గ సభ్యులు గా8మంది ఎన్నికయ్యారు.

## ముగిసిన క్రికెట్ టోర్నీ...

### ఏపీఎల్ అయిలాపూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ మ్యాచ్









కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో గత పది రోజులుగా ఏపీఎల్ (అయిలాపూర్ ప్రీమియర్ లీగ్) సీజన్ వన్ టోర్నీ నిర్వహించగా ఇట్టి టోర్నమెంట్ లో ఆరు టీములు పాల్గొన్నారు సోమవారం హెూరాహెూరీగా సాగిన మ్యాచ్లో వెంకట్ వారియర్స్ విన్నర్ గా కె ఎస్ ఆర్ టి రన్నర్ గా నిలిచింది విన్నర్గా నిలిచిన వెంకట్ వారియర్స్ కు 20వేల నగదు తో పాటు మెమొంటో రన్నర్ గా నిలిచిన కేఎస్ఆర్ టీం కు 10000 నగదు తో పాటు మెమొంటోను అందజేశావు ఈ కార్యక్రమంలో పిడుగు సందయ్య గంగాధర్ రాజనర్సయ్యగౌడ్ కరుణాకర్ రెడ్డి పన్నాల అంజిరెడ్డి నారాయణ ఎన్ఆర్ఐ బింగిసారపు శ్రీకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు

## అత్త, అల్లుడిపై నిప్పులు చెరిగిన - జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డికె అరుణ క్షమాపణ చెప్పాలి



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలను ఎమ్మెల్యే రాజకీయం చేయడం తగదని విలేకరుల సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిజెపి జాతీయ నాయకురాలు డికె అరుణ చేసిన అనుచిత వాఖ్యలు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఖండించారు.

మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అత్త, అల్లుడిపై సరితమ్మ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికలలో బిసి అభ్యర్థులకు మోసం చేసి గద్వాలలో తెరాసకు డికె అరుణ ఓట్లు వేయించకపోతే అల్లుడెలా గెలుస్తాడని, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ నిలబెట్టిన బిజెపి అభ్యర్థికి గద్వాలలో 7వేల ఓట్లు తెప్పించుకుని వాల్మీకి కులస్తులను మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ విషయం ప్రమాణం చేసి జములమ్మ గుడి మెట్లు ఎక్కి చెపుతారా లేక బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం మెట్లు ఎక్కి చెప్పుతారో డికె.అరుణమ్మ చెప్పాలని సరితమ్మ సవాలు విసిరారు. ఈ విషయం బిజెపి అధిష్టానం ఆలోచించాలన్నారు. ఇన్ని రోజులు ఎమ్మెల్యే కు రైతులు గుర్తుకు రాలేదా? ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలకు ఎమ్మెల్యే రాజకీయాలు చేయడం తగదని,ఎదైన ఉంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుందని, తమ ఓటమికి ప్రతీకారంగా అరుణమ్మ మహబూబ్‌నగర్ పార్లమెంటులో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇసాక్,

కౌన్సిలర్లు మహేష్, శ్రీమన్నారాయణ, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, నాగ శంకర్, రంజిత్, జమ్మిచేడు సురేష్, రాంచందర్, షాష, కుమారి నారాయణ, జమల్, మోహిన్, మాజీ సర్పంచ్ చిన్నపాడు ఆంజనేయులు, నందిన్నె వెంకటేష్, రాఘవేంద్ర, కుమారి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## సొంతగూటికి యూసుఫ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తలు..



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) ఆదివారం కాంగ్రెస్ లో చేరిన కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చ చంద్రశేఖర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి లింగంపల్లి ప్రణీత్ కుమార్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కశవత్రి కళ్యాణ్ లు తిరిగి సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు కొన్ని ప్రలోభాలకు లొంగి కాంగ్రెస్ పార్టీలో చేరామని మెమెప్పుడు సంజయన్న అడుగు జాడలో నడుస్తామని తెలిపారు అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన కుంట శేఖర్ పల్లి లక్ష్మణ్ చిట్యాల నగేష్ ఆర్మూర్ లక్ష్మణ్ న్యావనంది నరేష్ తో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి.

### -బెజవాడ రవిబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు





మధిర ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుతున్నాయి కానీ మున్సిపల్ కార్మికుల వేతనాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని పనికి భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %డ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మధిర మార్కెట్ యార్డులో ఎర్పాటు చేసిన పురపాలక సంఘం మధిర మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి బెజవాడ రవిబాబు, మంద వెంకటేశ్వర్లు హజరై కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ. మున్సిపల్ రంగంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ సూచనలు పాటిస్తు ప్రజల ప్రాణాలే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా ఎండనక వాననక దుమ్ము ధూళి వ్యర్థ పదార్థాలను తొలగిస్తు అనారోగ్యాల పాలవుతున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చేది అతితక్కువ వేతనాలు వాటితో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మిక కుటుంబాలు బ్రతుకు భారమై అప్పుల పాలవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించి,రక్షణ పరికరాలు, యూనిఫాం, కార్మికులకు సేఫ్టీ కోసం యాప్రాన్లు విధిగా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గడ్డం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతిభ చాటిన విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు









గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్, భారతీయ విద్యా భవన్ లో ఆదివారం రాత్రి జరిగిన ఈ-అభ్యాస్ 10 వ అవార్డుల ప్రధానోత్సవంలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన మాథ్స్, సైన్స్, రీజనింగ్ ఒలంపియాడ్ పరీక్షలలో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో ఒకటవ, రెండవ, మూడవ ర్యాంకులను వివిధ విభాగాలలో కైవసం చేసుకున్నారు. మొత్తం 8 మంది విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించారు. ఇట్టి విద్యార్థులను ఇస్రో, బెంగళూరు చంద్రయాన్ 3, ఆదిత్య %ూ% 1 మిషన్లలో భాగమైన సీనియర్ సైంటిస్టులు హరినాథ్, రవి కుమార్ లు పాల్గొని విద్యార్థులను మోమెంటులతో సత్కరించి అభినందించారు .ఈ కార్యక్రమంలో విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రత్నంను లైఫ్ టైం అచివ్ మెంట్ అవార్డు ఫర్ ది ఇయర్ 2024 తో ఘనంగా సత్కరించారు. ఇంతటి ఈ ఘన విజయాలకు కారణమైన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ వత్తి శ్రీధర్ తమ యొక్క అభినందనలను తెలియజేశారు.

## ధ్వజ స్థంభ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

### - వట్టిపల్లి మాజీ ఎంపీటీసీ రమావత్ భీమా నాయక్



మర్రిగూడ, ఏప్రిల్ 01, (వుదయం ప్రతినిధి):రాజాపేట తండా గ్రామపంచాయతీ, పద్మశాలి కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్థంభ నిర్మాణానికి గానూ, వట్టిపల్లి మాజీ ఎంపీటీసీ రమావత్ భీమా నాయక్ లక్ష రూపాయలను ఆలయ కమిటీకి సోమవారం నాడు విరాళంగా అందించారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రాజేందర్, కోటేష్, జయప్రకాష్, భిక్షం, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 1(ఎ.ఎం.ఎస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఉన్నతాధికారులతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో బారి చేరికలు.!



పరకాల ఏప్రిల్ 1(వుదయంప్రతినిధి) : పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కొలుగూరి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పరకాల పట్టణానికి చెందిన నామాల రాజన్న మాజీ యంపిపి, వేముల వీర భద్ర రావు, యండి. సర్వర్,యండి.అంకూస్, యండి. రహీమ్,ఆలేటి.రాజుకుమార్, ఆకుల. శ్రీనివాస్, కొలుగూరి. వెంకట్రావు, మార్గొడు. లక్ష్మణ్ రావు, బొమ్మిడి. శ్రీనివాస్ రెడ్డి గార్లు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, తోట విజయ్ పాల్గొన్నారు.

## పై అధికారులు జర స్పందించండి సారు..

### జీతం లేకున్నా 17 నెలల నుంచి పనిచేస్తున్న హాస్టల్ కుకింగ్ వర్కర్...





అచ్చంపేట2024 ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...అచ్చంపేట టౌన్ లో ఎస్సీ బాలుర వసతి గృహం నందు కోడెల సైదమ్మ అనే మహిళ గత రెండు సంవత్సరాల నుండి తేదీ (01-03-2022) నుండి 2024మార్చి నెల ఇప్పటివరకు జీతాలు ఇవ్వివడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. రిత్విక్ మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ ద్వారా వంట కూలిగా విధులు నిర్వహిస్తూ 24 నెలల జీవితంలో కేవలం 7 నెలల జీతం మాత్రమే తీసుకోని మిగిలిన 17 నెలల జీతం ఇప్పటివరకు ఇవ్వకుండా హాస్టల్లో వెట్టి చాకిరి చేయిస్తున్నారు. ఒక నిరుపేద కుటుంబికురాలు తన జీతంపైనే కుటుంబం ఆధారపడి ఉందని జీతం అందక కుటుంబం పోషణ ఇబ్బందికరంగా ఉందని అధికారులకు మొరపెట్టుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం కాని,పై అధికారులు కాని స్పందించి తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేసింది.

# మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.7 వేల 200 ఆర్థిక సహాయం



చెన్నరావుపెట, ఏప్రిల్ 1, (వుదయం ప్రతినిది): చెన్నారావుపేట: మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.7వేల 200 ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన గాదేగొని సదయ్య అనారోగ్యానికి గురై మృతి చెందాడు... మృతుని కుమారుడు రాజు అతని తో చిన్న నాడు చదువుకున్న మిత్రులు రూ.7 వేల 200 ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కెంచ ప్రవీణ్,అన్న బీరయ్య,వల్ల వేణు,పులిశెరు రాజేందర్,పల్లకొండ తిరుపతి,కేంచ అనిల్,రాస మల్ల సతీష్,వైనాల రాజు,ఎడ్ల రాజిరెడ్డి,గొట్టే రాజు,రోడ్డ కుమారస్వామి,నల్లతీగల శ్రీనివాస్,పీరాల ప్రవీణ్,పులి రమేష్,యోగేశ్వర్,జగదీశ్,రాజ్ కుమార్,నల్లాల రాజు,వృద్వి,జగన్ మోహన్,కార్తీక్, శీలం రమేష్,సురేందర్,పిట్టల వీరస్వామి,దుడ్డే రమేష్ లు ఉన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**– అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి**



కొండపాక/వుదయం: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని అదనపు పారణాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని రవీంద్ర నగర్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని అదన పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2,203, బీ గ్రేడ్‌కు రూ.2,183 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు.గతంలో మాదిరిగానే అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందన్నారు.ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు,ఏవో ప్రియదర్శిని,తాజా మాజీ సర్పంచ్ వాసరి లింగారావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యంకు కనీస మద్దతు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి): యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు పౌర సరఫరాలు, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సోమవారం ప్రతి మండలంలో ఒక కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు నిర్దేశించిన మేర అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించు విదంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



(వుదయంప్రతినిది): కామారెడ్డి గత నాలుగు నెలల నుంచి మన బిచ్కుంద గ్రామంలో వరుసగా హనుమాన్ మందిర్ కు సంబంధించిన ఆవులు కొన్ని రోజుల నుంచి చోరీకి గురి అవుతున్నాయి. అంతేకాకుండా ఒక యజమాని ఆవార శ్రీను ఇంటి ముందర కట్టేసిన 4 ఆవులకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి వాటిని దొంగలించడానికి ప్రయత్నించారు. ప్రయత్నం విఫలం కావడంతో అక్కడి నుంచి దుండగులు పారిపోయారు . ఈ సంఘటనపై హిందూ సంఘాలు గ్రామ పెద్దలు ,యువకులు, రైతులు, అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకునారు .. నాలుగు నెలల నుంచి ఈ రోజుటి వరకు 20 ఆవులు చోరీకి గురయ్యాయి కావున ఇకముందు దొంగతనాని గురి కాకుండా స్పందించాలని కోరుతున్నా%శీ%... బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఎస్సై గారికి కోరడం జరిగింది. పోలీస్ స్టేషన్ వెళ్లి కంప్లైంట్ ఇవ్వడం జరిగినది హిందూ సంఘాల ఆధ్వర్యంలో యువకులు, పెద్దలు, రైతులు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, హిందు వాహిని, భూమి ఫౌండేషన్, బజరంగ్దళ్, ఏబీవీపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగినది గోమాతలను కాపాడుకుందాం గోవులను సంరక్షిచుకుందాం.

# గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు



నిజాంసాగర్, ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్, పిట్లం మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని నిజాంసాగర్ ఏఎస్సై రాజేశ్వర్ హెచ్చరించారు. ఆయన సోమవారం నిజాంసాగర్ మండలంలోని గున్కుల్, మగ్దుంపూర్ గ్రామాలలో ఆయన లౌడ్ స్పీకర్ ద్వారా ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేశారు. ప్రస్థుతం ఎంపి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రజలు కూడా తమతో పాటు 50 వేల రూపాయలకు మించి నగదు తరలించినా, తమతో పాటు బంగారు ఆభరణాలు, పెద్ద మొత్తంలో చీరలు, కానుకలు తరలించినట్లయితే తనిఖీ బృందం అధికారులు వాటిని సీజ్ చేయడంతో పాటు తరలిస్తున్న వారిపై కేసులు సైతం నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు పోలీసుల నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నరావుపెట. (వుదయర్ ప్రతినిది ) ఏప్రిల్ 1: బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,స్థానిక నాయకులు పరామర్శించారు..చెన్నారవు పేట మండల అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్, కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్ ల తండ్రి హచ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా విషయాన్ని తెలుసుకున్న గోపాల్ నాయక్ వారి స్వగృహనికి వెళ్లి మృతుని పార్దీవ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.అనంతరం ఆయన కుమారులు మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్,భద్రు నాయక్,భార్య నర్సమ్మ లను పరామర్శించారు.

.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేశ్,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్,నాయకులు వీరు నాయక్,లావుడ్యా వెంకన్న,ఆకుల అశోక్,గడ్డి భద్రు,బాలు నాయక్,తూటి సారయ్య, ప్రసాద్,వేతదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలి



నిజాంసాగర్, ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో కొనసాగుతున్న నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని నిజాంసాగర్ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పి.గంగాధర్ సూచించారు. ఆయన సోమవారం మండలంలోని కొమలంచ గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలలో ప్రతీ మొక్క పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని పోయాలని, మొక్కలకు గ్రీన్ మ్యాట్‌లను ఏర్పాటు చేసి సంరక్షించాలని సంబందిత సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపెద్దలు, సిబ్బంది ఉన్నారు.

# బోనాలతో కిక్కిరిసిన మల్లన్న ఆలయ ప్రాంగణం...



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద మల్లన్న జాతరగా వెలసిన కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం పెద్దాపూర్ మల్లన్న స్వామి జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర కన్నుల పండుగగా సాగింది తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్రల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి మల్లన్న స్వామికి బోనాలు సమర్పించుకున్నారు సుమారు 30 వేల బోనాలు ఒకేసారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే ఆలయ ప్రాంగణం అంతా మల్లన్న నామస్మరణతో మార్మోగింది ఒగ్గు కళాకారులు డప్పు డోలు చప్పులతో బోనాలను ఎదుర్కొంటూ శివసత్తులు నృత్యాలు చేస్తూ ముందుకు కదులుతూ బోనాలకు స్వాగత పలికారు డప్పు చప్పుల మధ్య లక్షలాదిగా మల్లన్న స్వామి ఆలయం చుట్టు భక్తులు ఐదు ప్రదక్షణలు చేసి అనంతరం స్వామివారికి బోనాలు సమర్పించారు బోనాలు తిరుగుతున్న సమయంలో ఇసుక వేస్తే రాలనంత భక్తులు ఆలయ ప్రాంగణంలో నిండిపోయారు స్వామివారికి పసుపు (బండారు) బెల్లం సమర్పించుకొని భక్తులు భారీగా మొక్కలు చెల్లించుకున్నారు

# వరద కాలువకు భూషణ్ రావుపేట భూములకు సంబంధం ఏంటి?

**– రాళ్లవాగు కాలువ ద్వారానే భూషణ్ రావు పేట కు సాగునీరు..**

**– జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత వాక్యాలు అర్థరహితం..**



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కథలాపూర్ మండలం భూషణ్ రావు పేట లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత ఆదివారం పర్యటించి ఎండిన వరి పొలాలను పరిశీలించారు భూషణ్ రావు పేట శివారు భూములకు రాళ్లవాగు ప్రాజెక్టు ద్వారానే నీళ్ళు అందుతాయని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కు తెలవకపోవడం దారుణం వరద కాలువ నీళ్లు భూషణ్ రావు పేట శివారులకు అందం ఇది జగమెరిగిన సత్యం రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా భూషణ్ రావు పేట భూములకు సాగునీరు అందేది కుడి కాలువ తెగిపోయి ఏడాది కాలం గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అలాంటిది భూషణ్ రావు పేట వారి పొలాలు ఎండిపోతే జిల్లా పరిషత్ చైర్పర్సన్ పరామర్శించడం వరద కాలువ నీళ్లు లేకనే ఎండిపోయాయని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దాబా వసంత మాట్లాడడం తీరు చూస్తే ఈ ప్రాంతంపై అవగాహన లేదని తేలిపోయింది రాళ్లవాగు కుడికాలువ గురించి పది సంవత్సరాలుగా పట్టించుకోని బీఆర్ఎస్ పాలకులు పదవి పోయాక పంట పొలాల్లో పర్యటించడం చూసి మొసలి కన్నీరు కారిస్తే రైతులు నమ్మే పరిస్థితిలో లేరని ఇప్పటికైనా విఆర్ఎస్ నాయకులు వాస్తవాన్ని గ్రహించి అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తే బాగుంటుందన్నారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాళ్లవాగు కుడి కాలువ మరమ్మత్తు గురించి ఈఈ ఎస్ఈ నాతో ఇప్పటికే మాట్లాడి నిధులు మంజూరు కోసం కృషి చేస్తున్నారన్నారు

ఈ సమావేశంలో గడ్డం స్వామి రెడ్డి వాకిటి రాజారెడ్డి గడ్డం చిన్నారెడ్డి కూన శ్రీనివాస్ తలారి మోహన్ పి తిరుపతిరెడ్డి జి భూమారెడ్డి జి జలంధర్ రెడ్డి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీ పరామర్శించిన సిపిఎం నాయకులు



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి మాకునూరి హనుమంతు రావు ఇటివల మరణించారు సోమవారం సిపిఎం నేతలు వారి నివాసంలో హనుమంతు రావు చిత్ర పటానికి నివాళులర్పించి ఎమ్మెల్యే నీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు

ఈ పరామర్శలో సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ జిల్లా నాయకులు ఇందురి సులోచన రమేష్ వెంకట చారి రఫిక్ శేఖర్ వినోద్ జివన్ తదితరులు పాల్గొన్నారు

# సినిమా

## ఆ ఊహ ఒక్క రోజులో జరిగింది కాదు..


### విజయ్ దేవరకొండ ప్రశ్నకు చిరంజీవి రిప్లై



త్వరలోనే ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు విజయ్ దేవరకొండ ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే రౌడీబాయ్, మెగాస్టార్ చిరంజీవి ఓకే ఫ్రేములో ఉంటే ఎలా ఉంటుంది. ఓ ఈవెంట్‌లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవితో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ చిట్‌చాట్ చేశాడు. ఏవీలో మెగాస్టార్ జర్నీ చూస్తుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పాడు విజయ్ . ఈ రోజు తాను ఈ స్థితిలో ఉంటానని ఎప్పుడూ అనుకోలేదన్నాడు. మీరు మెగాస్టార్ , పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత అవుతారని ఊహించారా అని విజయ్ దేవరకొండ అడిగాడు. దీనికి చిరంజీవి మాట్లాడుతూ..ఆ ఊహ ఒక్క రోజులో జరిగింది కాదు. నా మనసులో నిత్యం కొన్ని విజువల్స్ చూసేవాడిని. స్కూల్‌లో, కాలేజీలలో డ్రామాలు, నాటకాల్లో పాల్గొని ఉత్తమ నటుడి అవార్డులు అందుకున్నాను. ప్రజలు నన్ను గుర్తించి మెచ్చుకునేవారు. నాకు చాలా గర్వంగా అనిపించేది. ఆ ప్రశంస నాలో కోరికను పెంచింది. దీంతో సెలబ్రిటీలు చాలా ఎక్కువ అటెన్షన్ పొందుతారని తెలుసుకున్నా. నా ఇష్ట దేవుడైన హనుమంతుడిని ప్రార్థిస్తూ.. నేను నా కల కోసం పని చేస్తూనే ఉన్నాను. నన్ను నేను నమ్ముకుని ఇండస్ట్రీలో పెద్దగా ఎదిగాను. నేను అలాంటి స్థాయికి చేరుకుంటానని నాకు తెలుసునన్నాడు. చిరంజీవి కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చారన్న విజయ్ దేవరకొండ.. మీ కుటుంబంలో ఫ్యామిలీ స్టార్ ఎవరని చిరును అడిగాడు. చిరంజీవి స్పందిస్తూ.. తన తండ్రి తన ఫ్యామిలీ హీరో అని, ఫ్యామిలీ స్టార్ అని అన్నారు. మా నాన్న సంపాదించేది తక్కువే అయినా, అమ్మానాన్నల బాగోగులు చూసుకునేవాడని చెప్పాడు.



## దసరా లాంటి బ్లాక్‌బస్టర్ కోసం




దసరా లాంటి బ్లాక్‌బస్టర్ కోసం..2023లో రిలీజైన పీరియడ్ లవ్, మాస్ యాక్షన్ డ్రామా 'దసరా' బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటి. ఈ చిత్రానికి పని చేసిన త్రయం మరోసారి ప్రేక్షకులకు సరికొత్త చిత్రాన్ని చూపించేందుకు రెడీ అవుతున్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్న కొత్త చిత్రం కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టారు. శ్రీకాంత్ ఓదెల 'దసరాతో రచయితగా, దర్శకుడిగా తన సత్తా చాటి ప్రశంసలు అందుకున్నారు. మునుపెన్నడూ లేని మాస్ క్యారెక్టర్‌లో నానిని ప్రెజెంట్ చేశారు. ఈ కొత్త సినిమా అనౌన్స్ మెంట్ పోస్టర్ ఎరుపు రంగులో పెయింట్ చేయబడింది. ఇది వైలెన్స్‌ని సూచిస్తోంది. నాని గడ్డం, మెలితిప్పిన మీసాలతో మ్యాసీవ్ అవతార్‌లో కనిపించారు. నానిని పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేయడానికి శ్రీకాంత్ మరో విన్నింగ్ స్క్రిప్ట్ రెడీ చేశారని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని 2025 వేసవిలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.

## చీరలో రాశి పోసిన అందం



మోడర్న్ ఔట్ ఫిట్ వేసినా.. చీర కట్టినా.. ఎలా అయినా అందంగా, సెక్సీగా కనిపించే బ్యూటీ రాశి ఖన్నా. అవకాశాలు తగ్గాక సూపర్ హాట్ ఫోటో షూట్లతో సోషల్ మీడియా కుర్రాళ్లకు రెగ్యులర్ ట్రీట్స్ ఇస్తున్న రాశి..అప్పుడప్పుడూ చీరలోనూ మెరిసిపోతుంటుంది. తాజాగా ఆమె తన కొత్త చిత్రం ఆరణ్మయి-4 ఆడియో వేడుకలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో మరో హీరోయిన్ తమన్నా కూడా పాల్గొంది. కానీ అందరి దృష్టి రాశి మీదే నిలిచింది. పసుపుపచ్చ వర్ణంలో చీర కట్టిన రాశి పోత పోసినట్లున్న అందాలతో మత్తెక్కించేసింది. చీరలోనే అందాలను ఎంతగా ఎలివేట్ చేయొచ్చో అంతా చేసింది రాశి ఖన్నా. మోడర్న్ ఔట్‌ఫిట్‌ను మించి సెక్సీగా ఉందంటూ ఆమె అందాలకు ఫిదా అయిపోతూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. నిన్నట్నుంచి రాశి ఫొటోలు సోషల్ మీడియాను కళకళలాడిస్తున్నాయి. ఈ మధ్య రాశి కెరీర్ కొంచెం డల్ అయింది. తెలుగులో దాదాపుగా అవకాశాలు ఆగిపోయాయి. తమిళంలో కూడా కెరీర్ ఏమంత గొప్పగా లేదు. ఔట్ డేటెడ్ హార్రర్ కామెడీ జానర్లో రాశి చేసిన ఆరణ్మయి-4 త్వరలోనే విడుదల కాబోతోంది. సీనియర్ దర్శకుడు సుందర్.సి ఆరణ్మయి ఫ్రాంఛైజీలో తీసిన నాలుగో సినిమా ఇది. ఈ చిత్రాన్ని రాశి, తమన్నాల గ్లామరే కాపాడాలి. అంతకుమించి ఆకర్షణలేమీ కనిపించడం లేదు సినిమాలో.



## తంగలాన్ అనౌన్స్‌మెంట్ ఆన్ ది వే!

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు కోలీవుడ్ హీరో చియాన్ విక్రమ్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో మాళవిక ఇదివరకెన్నడూ కనిపించని విధంగా.. కంప్లీట్ డీగ్లామరైజ్డ్ రోల్‌లో నటిస్తున్నట్టు.. తంగలాన్ నుంచి షేర్ చేసిన మాళవికా మోహనన్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. తంగలాన్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. కాగా ఏప్రిల్ 17న విక్రమ్ బర్త్ డే. ఈ నేపథ్యంలో తంగలాన్ మేకర్స్ రిలీజ్ డేట్ ను ప్రకటిస్తారని సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక అప్‌డేట్ కూడా రానున్నట్టు టాక్. పా రంజిత్ దర్శకత్వంలో తమిళ్ అడ్వెంచరస్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాను 2024 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ మేరకు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. తంగలాన్ గ్లింప్స్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. తంగలాన్ 2డీ, 3డీ ఫార్మాట్లలో కూడా విడుదల కాబోతుంది. పార్వతి తిరువొత్తు మరో ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

## ఆర్య 3 అవకాశమే లేదు

అల్లు అర్జున్ కెరీర్ ని గొప్ప మలుపు తిప్పిన బ్లాక్ బస్టర్ గా ఆర్య తనకే కాదు డెబ్యూ చేసిన దర్శకుడు సుకుమార్ కి, అభిమానులకు ఎంతో స్పెషల్ గా నిలిచిపోయింది. గంగోత్రిలో లుక్స్, నటన గురించి కామెంట్ చేసిన వాళ్లకు బన్నీ రెండో చిత్రంతోనే బదులు చెప్పడం చిన్న విషయం కాదు. రాబోయే మే 7 ఈ క్లాసిక్ లవ్ స్టోరీకి 20వ వార్షికోత్సవం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాత దిల్ రాజు భారీ ఎత్తున రీ యూనియన్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. నిన్న లవ్ మీ సాంగ్ లాంచ్ లో ప్రకటించేశారు. ఆర్య 2 ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదనే సంగతి తెలిసిందే.అంతగా ఆడకపోయినా బన్నీ క్యారెక్టరైజేషన్, దేవిశ్రీ ప్రసాద్ పాటలకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ నేపథ్యంలో ఆర్య 3 ప్రకటన ఏమైనా రావొచ్చనే అంచనాలు అభిమానుల్లో మొదలయ్యాయి. వాస్తవిక కోణంలో దానికి ఛాన్స్ లేదని చెప్పాలి. ఎందుకో చూద్దాం. పుష్ప 2 ది రూల్ ఆగస్ట్ లో రిలీజయ్యాక అల్లు అర్జున్ లిస్టులో అట్లీ, త్రివిక్రమ్ శ్రీనివాస్, సందీప్ రెడ్డి వంగా ఉన్నారు. వీళ్ళలో ఎవరిది ముందు ఉంటుందో ఇంకా స్పష్టత లేదు. పుష్ప 3 గురించి ప్రచారాన్ని టీమ్ కొట్టిపారేయడం లేదు కనక థర్డ్ పార్ట్ వచ్చే అవకాశం లేకపోలేదు. ఎలా చూసుకున్నా అల్లు అర్జున్ ఇంకో నాలుగేళ్లు బిజీనే. మరి ఆర్య 3 ఆ తర్వాత చేయాలంటే బాగా ఆలస్యమవుతుంది. ఆమాంతం పెరిగిన ప్యాన్ ఇండియా ఇమేజ్ ముందు ఆర్య లాంటి లవర్ బాయ్ పాత్రలు బన్నీకి ఇప్పుడంతగా నప్పవు.



# ట్యాపింగ్ కేసు ఎవ్వర్నీ వదలం

-మొదటి పేజి తరువాయి

అని బీఆర్ఎస్ వాళ్లకు భయం పట్టుకుందని ఉత్తమ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని, కేసీఆర్ కుటుంబం తప్ప మిగతా అందరూ కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సాగుతున్న కాంగ్రెస్ పాలనను చూసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తున్నారని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సీట్లు తప్పకుండా గెలుస్తామని ఉత్తమ్ జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ మిగలదని స్పష్టం చేశారు. తెలంగాణలో తాగునీరు సమస్య, కరెంట్ సమస్య లేదని ఉత్తమ్ అన్నారు. కేసీఆర్ లాగా మాకు ఫామ్ హౌజ్ లో పడుకునే అలవాటు లేదని, ప్రతీరోజూ సచివాలయానికి వస్తున్నామని చెప్పారు. ప్రతి సమస్యపై వారంపదిరోజులకు ఒకసారి రివ్యూ చేస్తున్నామని ఉత్తమ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 40వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టారని విమర్శించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు దబాయింపు చేశారని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావటం జరగదని అన్నారు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ఒడిపోవడమే కాదు, పార్టీ మిగలదు అనే భయం కేసీఆర్‌లో మొదలైందన్నారు. పొంగనాలకు పోయి జాతీయ పార్టీ అన్నారని.. ఇంత తొందరగా ఏ పార్టీ కుప్ప కూలిపోలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మిగలదని అన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప



బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. జనరేటర్ పెట్టుకొని మిటింగ్ పెట్టి, టెక్నికల్ ప్రాబ్లం వస్తే కరెంట్ పోయిందని కేసీఆర్ అబద్ధం చెప్పారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ అని.. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారమన్నారు. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదన్నారు.పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని బీఆర్ఎస్ చీఫ్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ - జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు.

కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే

హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. నిన్న కేసీఆర్ స్పీచ్ విన్నాక ఇంత సిగ్గు లేకుండా ఎలా మాట్లాడారు అని అనిపించిందన్నారు. ఒడిపోవడమే కాదు, పార్టీ మిగలదు అనే భయం కేసీఆర్‌లో మొదలైందన్నారు. పొంగనాలకు పోయి జాతీయ పార్టీ అన్నారని.. ఇంత తొందరగా ఏ పార్టీ కుప్ప కూలిపోలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మిగలదని అన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. జనరేటర్ పెట్టుకొని మీటింగ్ పెట్టి, టెక్నికల్ ప్రాబ్లం వస్తే కరెంట్ పోయిందని కేసీఆర్ అబద్ధం చెప్పారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ అని.. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారమన్నారు. రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదన్నారు.

పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్తామని బీఆర్ఎస్ చీఫ్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ - జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థవంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.

# అకౌంటెంట్‌ను సీఎండీ చేసిన ఘనత కేసీఆర్‌దే

-మొదటి పేజి తరువాయి

యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుపై ప్రస్తుతం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కేసీఆర్ పదేళ్లలో ఎస్ఎల్‌బీసీ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదు. కాళేశ్వరం కార్పొరేషన్ బకాయిలు చెల్లిస్తాం. డిఫాల్ట్ కాబోము. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగుతోంది. ఐఐటీలో చదివిన ఐఏఎస్‌లను డిస్కంలకు చీఫ్‌లను చేశాం. కేసీఆర్ మాత్రం ఒక అకౌంటెంట్‌ను సీఎండీ చేశారు' అని భట్టి విమర్శించారు.

**కేసీఆర్ ఆ విషయంలో చిల్లర ప్రచారం చేస్తున్నారు**

తెలంగాణ ప్రజలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం నాడు ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. జనరేటర్ పవర్‌తో నిన్నటి సభలో కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి మధ్యలో కరెంట్ పోయిందని చిల్లర ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పర్యావరణ అనుమతులను ఎన్జీటీ రద్దు చేసినా కేసీఆర్ పట్టించుకోలేదని మండిపడ్డారు.ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు.

2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్



కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆసంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కావడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

# రేవంత్ జర జాగ్రత్త..

-మొదటి పేజి తరువాయి


రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహకంరానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. నల్లగొండ జిల్లా రైతన్నలకు విజ్ఞప్తి. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

**లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..?**

రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరు అని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయ కున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

**మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది..**

నీ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన మాకు లేదు.. డేంజర్ బీఆర్ఎస్ నాయకులతో లేదు. మీకు ప్రమాదమంతా నల్లగొండ, ఖమ్మం బాంబులతోనే ఉంది. ఏక్‌నాథ్ షిండేలు మీ పార్టీలో ఉన్నారని బీజేపోళ్లు చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. నీ పక్కన ఉన్నారు డేంజర్ గాళ్లు. రేవంత్ రెడ్డి మీరు ఐదేండ్లు సీఎంగా ఉండాలి. కానీ 420 హామీలు అమలు చేయాలి. అవి అమలు చేయకపోతే వదలిపెట్టం. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు



రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతలు ఎదురుచూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు.

**ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది..**

పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు

కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరే మొదటి వ్యక్తి రేవంత్ రెడ్డి'

జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, జేబుదొంగలే ఆ పని చేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. నల్లగొండ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి పేగులు మెడలో వేసుకుని తిరుగుతా అంటున్నారు. బోటీ కొట్టేవాళ్లే ఆ పని చేస్తారు. ఏక్ నాథ్ షిండేలు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. నల్లగొండ, ఖమ్మంలో ఉన్నవారితోనే నీకు(సీఎం రేవంత్‌రెడ్డి) ప్రమాదం ఉంది. కేసీఆర్ పర్యటన వీడియోలు చూస్తుంటే నల్లగొండలో ఎలా ఓడిపోయామని అనిపించింది.

ఎన్నికల ముందు నల్లగొండ జిల్లాలో జరిగిన సభలకు హాజరైతే జనాలు బ్రహ్మాండగా వచ్చారు. నల్లగొండ జిల్లాలో ఏడెనిమిది సీట్లు వస్తాయని అనుకున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు లోక్ సభ ఎన్నికల్లో జరగకుండా ఆత్మవిమర్శ చేసుకుందాం. భారతదేశంలోనే అత్యధికంగా లక్షా అరవై వేల ఉద్యోగాలు ఇచ్చి కూడా వారి మనసు గెలుచుకోలేదు. ముప్పై వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ అంటున్నారు. నోటిఫికేషనే ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా ఇచ్చారో రేవంత్ చెప్పాలి. పోస్టల్ బ్యాలెట్లలో ఉద్యోగులు 70-80 శాతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. 73 శాతం జీతం పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. ఒకటిన జీతాలు ఇవ్వకపోయినందుకు బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. రైతులకు కేసీఆర్ చేసినంత మేలు దేశంలో ఎవరూ చేయలేదు. రైతుబంధు, 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్. రైతులు కూడా బీఆర్ఎస్‌కు దూరం అయ్యారు. జిల్లాలో ఫ్లోరోసిస్ బూతాన్ని పెంచిపోషించింది కాంగ్రెస్ పార్టీ. ఆ బూతాన్ని తరిమికొట్టింది బీఆర్ఎస్. కాంగ్రెస్ నాయకులు జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజ్ తీసుకురాలేకపోయారు.

## రూ. 151 చెల్లిస్తే.. ఇంటికే రాములోరి తలంబ్రాలు

-మొదటి పేజి తరువాయి



వైభవంగా జరగనున్నాయి. వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని ఉపయోగించుకోవచ్చు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 040-23450033, 040-69440000, 040-69440069ను సంప్రదించాలని సూచించారు.

## పార్లమెంట్ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్..

-మొదటి పేజి తరువాయి

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గాలకు మంత్రులు, సీనియర్ నేతలను ఇన్‌ఛార్జులుగా నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిండెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జులు..

ఖమ్మం- పొంగులేటి శ్రీనివాసరెడ్డి నల్లగొండ- ఉత్తమ్‌కుమార్ రెడ్డి కరీంనగర్- పొన్నం ప్రభాకర్ పెద్దపల్లి- శ్రీధర్‌బాబు వరంగల్- రేవూరి ప్రకాశ్‌రెడ్డి మహబూబాబాద్- తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్- ఒబెదుల్లా కొత్వాల్ సికింద్రాబాద్- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భువనగిరి- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాగర్‌కర్నూలు- జూపల్లి కృష్ణారావు మహబూబ్‌నగర్- సంపత్‌కుమార్ చేవెళ్ల- వేం నరేందర్‌రెడ్డి మల్కాజ్‌గిరి- మైనంపల్లి హన్మంతరావు మెదక్- కొండా సురేఖ నిజామాబాద్- పి.సుదర్శన్‌రెడ్డి ఆదిలాబాద్- సీతక్క జహీరాబాద్- దామోదర రాజనర్సింహ ఇదిలావుంటే.. తెలంగాణకు సంబంధించి మూడు జాబితాలు రిలీజ్ కాగా.. ఫస్ట్ లిస్ట్‌లో నలుగురు, సెకండ్ లిస్టులో ఐదుగురు, మరోలిస్టులో నలుగురు మొత్తం.. 13 మంది పేర్లను ప్రకటించింది కాంగ్రెస్.

మహబూబ్‌నగర్- వంశీచంద్‌రెడ్డి, జహీరాబాద్- సురేశ్‌షెట్కార్, మహబూబాబాద్- బలరామ్‌నాయక్, నల్గొండ- కుందూరు రఘువీర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి- సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్- దానం నాగేందర్, చేవెళ్ల- రంజిత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్- మల్లు రవి, పెద్దపల్లి- గడ్డం వంశీకృష్ణ, ఆదిలాబాద్- ఆత్రం సుగుణ, నిజామాబాద్- తాటిపర్తి జీవన్‌రెడ్డి, మెదక్- నీలం మధు, భువనగిరి- చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్లను ఫైనల్ చేశారు.

మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా టీ.కాంగ్రెస్ దూసుకెళ్తోంది. దానిలో భాగంగా.. దశల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తున్న కాంగ్రెస్.. తాజాగా.. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు మంత్రులు, సీనియర్ నేతలను ఇన్‌ఛార్జులుగా నియమించింది. అయితే.. పోటీ ఎక్కువగా ఉండడంతో పెండింగ్‌లోనున్న వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి.

**తెరపైకి కొత్త వ్యక్తి**

కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి.

పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది.

కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో పాటు షానవాజ్ తుబుసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

## రివర్స్ రాజకీయం!?

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పుడంతా రివర్స్ రాజకీయం నడుస్తోంది. భూమి గుండ్రంగా ఉందన్నట్లుగా గతంలోకేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని, నేతల్ని ఎలా పార్టీలో చేర్చుకున్నారో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నేతల్ని అలా చేర్చుకునే ప్రయత్నం చేస్తోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతిపక్షమే లేకుండా చేయాలనుకున్నారు కేసీఆర్. సాధ్యం కాలేదు. కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని రెండు సార్లు శాసనసభాపక్షాల్ని విలీనం చేసుకున్నారు. అయినా కాంగ్రెస్ బేషుగ్గా ఉంది. ఇప్పుడు అధికారంలోకి కూడా వచ్చింది. అంటే కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలన్నీ తప్పని తేలిపోయింది. అయినా కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ అదే తప్పు ఎందుకు చేస్తోంది. కొత్తగా చేరే వాళ్లతో ఆ పార్టీకి లాభం కన్నా నష్టమే ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ బీఆర్ఎస్ ఎంత ఉన్నత స్థితిని చూసిందో ఇప్పుడు అంతటి హీన స్థితిని ఎదుర్కొంటోంది. అధికారం రాగానే వచ్చిన నేతలంతా అధికారం పోగానే మళ్లీ అధికార పార్టీ వైపు వెళ్తున్నారు. సిట్టింగ్ ఎంపీల నుంచి మొదలుకుని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యులు తమను తాము రక్షించుకునేందుకు పార్టీలు మారుతున్నారు. పెద్దపల్లి ఎంపీ సీటును కొప్పుల ఈశ్వర్‌కు ప్రకటిస్తారని తెలియగానే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పంచన చేరారు. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డికి టికెట్ ఇచ్చినా?గులాబీ బాస్ చెప్పినా.. రాత్రికి రాత్రే హస్తం గూటికి చేరి అదే పార్టీ నుంచి టికెట్ సంపాదించుకున్నారు. జహీరాబాద్, నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు బిబి.పాటిల్, రాములు బీజేపీ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ నుంచి మళ్లీ బరిలో నిలిచారు. అయితే రాములు మాత్రం తన కొడుకును లైన్లో పెట్టారు. ఇక హైదరాబాద్ శివారులో గట్టి పట్టున్న పట్నం మహేందర్ రెడ్డి చివరి క్షణంలో కాంగ్రెస్ గూటికి చేరి తన భార్య సునితారెడ్డికి మల్కాజిగిరి టికెట్ దక్కించుకున్నారు. ఇక దానం నాగేందర్ ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గులాబీ పార్టీ నుంచి గెలిచినా కాంగ్రెస్ కండువా కప్పుకుని సికింద్రాబాద్ ఎంపీ ఆభ్యర్థిగా బరిలో నిలిచారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, ఆరూరి రమేష్, లాంటి నేతలు పార్టీలు మారారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అతని కూతురు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ టికెట్ దక్కించుకున్న కడియం కావ్య, రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు, అతని కూతురు హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లాంటి ముఖ్యులూ పార్టీ మారేందుకు సిద్దమయ్యారు. వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మెన్ల వరకొస్తే రాష్ట్ర వ్యాప్తంగా భారీగా పార్టీని వీడుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ కమ్ సీఎంగా డబుల్ రోల్ పోషిస్తున్న రేవంత్ రెడ్డి పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ స్థిరీకరణ అనే కాన్సెప్ట్ ను ఏకకాలంలో అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన చేరికల కోసం గేట్లు ఎత్తారు. తాము గేట్లు ఎత్తామని ప్రకటించిన వెంటనే పోలోమంటూ పెద్ద ఎత్తున నేతలు తరలి వస్తున్నారు . కానీ వీరంతా కాంగ్రెస్ పతనం కోసమే వస్తున్నారని చరిత్ర నిరూపిస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అండ్ టీం .. ఏటికి ఎదురీది గెలిచారు. ప్రస్తుతం పార్టీలో చేరుతున్న వారంతా కాగ్రెస్ పార్టీని ఓడించడానికి సర్వశక్తులు ఒడ్డిన వాళ్లే.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.